

# ఎల్లో సింగం
YELLOW SINGAM




డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 305 | పేజీలు 15 | వెల 4/- | శుక్రవారం 24 అక్టోబర్ 2025


### పెట్రో కెమికల్ రంగంలో

# ఏపీలో అపార అవకాశాలు

- ఏపీని గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్‌గా తీర్చిదిద్దే చంద్రబాబు ప్రణాళిక
- అబుదాబీ చర్చలు.. ఇంధనం నుంచి ఇన్నోవేషన్ దాకా ఏపీ దౌత్యం
- పెట్రోకెమికల్, టెక్ రంగాల్లో ఏపీకి కొత్త అవకాశాలు: అబుదాబీ దౌత్యం
- రెండో రోజు పర్యటనలో అబుదాబి పారిశ్రామికవేత్తలతో సీఎం భేటీ
- ఏపీలో పెట్టుబడులు పెట్టాలని టెక్ కంపెనీలకు ఆహ్వానం



యూఏఈలో రెండో రోజు పర్యటనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అబుదాబిలోని పారిశ్రామిక, టెక్, ఎనర్జీ రంగాల ప్రముఖ ప్రతినిధులతో భేటీ కలసి ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులకు అపార అవకాశాలు ఉందని వివరించారు. గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, పెట్రోకెమికల్, బ్యాటరీ స్టోరేజ్, డిజిటల్ గవర్నెన్స్ మరియు క్లౌడ్ కంప్యూటింగ్ వంటి రంగాల్లో రాష్ట్రం వ్యూహాత్మకంగా అనుకూలమని, కృష్ణపట్నం, మచిలీపట్నం, రామాయపట్నం, కాకినాడ వంటి పోర్టుల సమీపంలో పెట్టుబడులు వేగంగా అమలు చేయదగిన అవకాశాలు ఉన్నాయని అన్నారు. జీ 42, అపెక్స్, మస్దార్, అగ్తియా, లులు గ్రూప్ వంటి యూఏఈ కంపెనీల ప్రతినిధులతో వన్-టు-వన్ సమావేశాల్లో కొత్త ఇన్నోవేషన్, టెక్నాలజీ ప్రాజెక్టులపై చర్చ చేసి, సంయుక్త వర్కింగ్ గ్రూప్ ఏర్పాటు చేసి భవిష్యత్ పెట్టుబడులను వేగవంతంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఏపీని దక్షిణాసియాలో టెక్ మరియు ఇండస్ట్రీల హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్రం ఇన్నోవేషన్, డేటా సెంటర్స్, AI-ML, హెల్త్‌టెక్, క్లౌడ్ సేవల కోసం ప్రతిష్టాత్మక వాతావరణం కలిగివుండేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

## నేడు వాణిజ్య, ఆర్థిక మంత్రులతో సీఎం చంద్రబాబు భేటీ

- 3వ రోజు వరుసగా పారిశ్రామిక ప్రతినిధులతో వన్-టూ-వన్ చర్చలు
- దుబాయ్‌లో ఏపీ డయాస్పోరాతో విస్తృత సమావేశం
- ఎల్ఎన్‌జీ, లిక్విడ్ పెట్రోలియం, హెల్త్‌కేర్, వర్చువల్ అసెట్స్ పెట్టుబడులపై ఫోకస్
- నవంబర్ 14-15, విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సుకు పారిశ్రామికవేత్తలను ఆహ్వానం

## ఫుడ్ ప్రాసెసింగ్, ఎనర్జీ రంగాల్లో పెట్టుబడుల పిలుపు

- రాష్ట్రంలో కోకో ఉత్పత్తి బాగుంది..
- గ్రీన్ ఎనర్జీ, చాక్లెట్ పరిశ్రమ స్థాపనపై చర్చలు
- అబుదాబీ పారిశ్రామికవేత్తలతో వరుస భేటీలు
- విశాఖ పెట్టుబడి సదస్సుకు గల్ఫ్ ఇండస్ట్రీల ఆహ్వానం

# ఏపీలో విద్యా విప్లవం



- వరల్డ్ క్లాస్ ఎడ్యుకేషన్ లక్ష్యంగా విప్లవాత్మక సంస్కరణలు
- విద్యార్థులను భవిష్యత్ నైపుణ్యాలకు సిద్ధం చేసేందుకు లీప్ విధానం
- మెల్‌బోర్న్ ఎడ్యుకేషన్ రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి లోకేష్

## కర్నూలు ఘోర బస్సు ప్రమాదం

- 11 మందికి పైగా సజీవదహనం
- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ దిగ్భ్రాంతి

## ఏపీలో హెరిటేజ్ టూరిజం అభివృద్ధికి సహకారం అందించండి

- క్రికెట్, హాకీల్లో ఉమ్మడి శిక్షణా శిబిరాలు, ఫ్రెండ్లీ మ్యాచ్‌లు నిర్వహించండి
- విక్టోరియా టూరిజం, స్పోర్ట్స్ శాఖల మంత్రి స్టీవ్ డిమోపౌలోస్‌తో లోకేష్ భేటీ

## ఫార్మసీ, పారామెడికల్ కోర్సుల్లో నూతన పాఠ్య ప్రణాళికలు

- గ్రామీణ ఆరోగ్య సంరక్షణ, తాగునీటి సరఫరాపై ఉమ్మడి పరిశోధనలు చేపట్టండి
- టాస్మానియా యూనివర్సిటీ ప్రతినిధులతో మంత్రి నారా లోకేష్ భేటీ

# పెట్రో కెమికల్ రంగంలో
# ఏపీలో అపార అవకాశాలు

- ఏపీని గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్‌గా తీర్చిదిద్దే చంద్రబాబు ప్రణాళిక
- అబుదాబీ చర్చలు.. ఇంధనం నుంచి ఇన్నోవేషన్ దాకా ఏపీ దౌత్యం
- పెట్రోకెమికల్, టెక్ రంగాల్లో ఏపీకి కొత్త అవకాశాలు: అబుదాబీ దౌత్యం
- రెండో రోజు పర్యటనలో అబుదాబి పారిశ్రామికవేత్తలతో సీఎం భేటీ
- ఏపీలో పెట్టుబడులు పెట్టాలని టెక్ కంపెనీలకు ఆహ్వానం



**అబుదాబి, అక్టోబర్ 23(ఎల్లో సింగం):** దక్షిణాసియాకు చేరువగా సుదీర్ఘ సముద్ర తీర ప్రాంతం కలిగిన ఆంధ్రప్రదేశ్... ఇంధన రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు అత్యంత అనుకూలమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ రంగంలో పెట్టుబడులకు ఏపీలో విస్తృతంగా అవకాశాలు ఉన్నాయని అబుదాబి నేషనల్ ఆయిల్ కంపెనీ ప్రతినిధులకు వివరించారు. యూఏఈ పర్యటనలో భాగంగా రెండో రోజు గురువారం అబుదాబీలో అల్ మైరాహ్ ఐలాండ్‌లోని ఏడీజీఎ స్క్వేర్‌లో ఏడీఎన్ఓసీ గ్లోబల్ ట్రేడింగ్ ప్రతినిధి అహ్మద్ బిన్ తలిత్‌తో ముఖ్యమంత్రి సమావేశం అయ్యారు. ఈ భేటీలో పెట్రోకెమికల్, ఇంధన, ఎల్ఎన్‌జీ, గ్యాస్ ప్రాసెసింగ్, పోర్ట్ లాజిస్టిక్స్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో అవకాశాలు గురించి చర్చించారు. కృష్ణపట్నం, మచిలీపట్నం, రామాయపట్నం, కాకినాడ వంటి పోర్టుల సమీపంలో పెట్రో కెమికల్, ఎనర్జీ రంగాల పెట్టుబడులకు అనువుగా ఉంటాయని సీఎం అన్నారు. ఏడీఎన్ఓసీ-ఆంధ్రప్రదేశ్ మధ్య సాంకేతిక సహకారం పైనా స్పష్టమైన రోడ్‌మ్యాప్ సిద్ధం చేయాలని భేటీలో ఇరువురు నిర్ణయించారు.

### అబుదాబీ చాంబర్ ఆఫ్ కామర్స్ ఛైర్మన్‌తోనూ భేటీ

అబుదాబీ చాంబర్ ఛైర్మన్ అహ్మద్ జాసిమ్ అల్ జాబీతో, జీ 42 సీఈఓ మాన్సూర్ అల్ మాన్సూరీతోనూ ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా ఏపీ పయనిస్తోందని, రాజధాని అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సేవలు జనవరి నుంచి అందుబాటులోకి వస్తున్నాయని సీఎం తెలిపారు. కొత్త అవకాశాలకు, ఇన్నోవేషన్‌కు అమరావతి కేంద్రంగా ఉంటుందన్నారు. విశాఖలో నవంబర్ 14, 15 తేదీల్లో జరిగే భాగస్వామ్య సదస్సుకు రావాలని ఈ సందర్భంగా వారిని సీఎం ఆహ్వానించారు. కృత్రిమ మేధస్సు, క్లౌడ్ కంప్యూటింగ్, హెల్త్‌టెక్ రంగాల్లో నూతన ఆవిష్కరణలపై పనిచేస్తున్న జీ 42 ఇంటర్నేషనల్ సంస్థను ఏఐ డేటా సెంటర్లు, ఇన్నోవేషన్ ల్యాబ్స్, స్మార్ట్ గవర్నెన్స్ టెక్నాలజీని రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు స్వాగతించారు.

### టెక్ కంపెనీ ప్రతినిధులతో నెట్వర్క్ లంచ్

అనంతరం అబుదాబీలోని పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు బృందం నెట్వర్క్ లంచ్ సమావేశంలో పాల్గొంది. దీనిలో జీ 42 సీఈవో మనుకుమార్ జైన్, ఏడీఐసీ గ్లోబల్ హెడ్ లలిత్ అగర్వాల్, ఐహెచ్‌సీ సీఈవో అజయ్ భాటియా, డబ్ల్యుఐవో బ్యాంక్ సీఈవో జయేష్ పాటిల్, పాలిగాన్ మార్ఫిక్ సీఈవో జయంతి కనాని, ట్రక్కర్ సీఈవో గౌరవ్ బిశ్వాస్, పాలసీ బజార్ గ్రూప్ సీఈవో యశిష్ దహియా, ఇన్స్యూరెన్స్ మార్కెట్ సీఈవో అవినాష్, ఇన్సార్ట్స్ సీఈవో అజార్ ఇక్బాల్, జీఐఐ సీఈవో పంకజ్ గుప్తా, నూన్ సీఈవో ఫరాజ్ ఖలీద్, ఇన్సెప్షన్ సీఈవో ఆశీష్ కోషి పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను భారతదేశానికి టెక్ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దే లక్ష్యాన్ని వారికి వివరించారు. రాష్ట్రంలో డేటా సెంటర్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-మెషిన్ లెర్నింగ్, ఫిన్ టెక్, హెల్త్ టెక్, క్లౌడ్ కంప్యూటింగ్, డిజిటల్ గవర్నెన్స్ వంటి రంగాల్లో పెట్టుబడులకు గల అవకాశాలను సూచించారు. త్వరలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా ఏపీలో ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేస్తున్నామని చెప్పారు. యూఏఈలో టెక్నాలజీ ఆధారిత కంపెనీలతో సంయుక్త వర్కింగ్ గ్రూప్ ఏర్పాటు చేసి ఏపీలో భవిష్యత్ ప్రాజెక్టులను వేగంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి తన ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, టీజీ భరత్‌తో పాటు పరిశ్రమలశాఖ, ఈడీబీకి చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నేడు వాణిజ్య, ఆర్థిక మంత్రులతో సీఎం చంద్రబాబు భేటీ

- 3వ రోజు వరుసగా పారిశ్రామిక ప్రతినిధులతో వన్-టూ-వన్ చర్చలు
- దుబాయ్‌లో ఏపీ డయాస్పోరాతో విస్తృత సమావేశం
- ఎల్ఎన్‌జీ, లిక్విడ్ పెట్రోలియం, హెల్త్‌కేర్, వర్చువల్ అసెట్స్ పెట్టుబడులపై ఫోకస్
- నవంబర్ 14-15, విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సుకు పారిశ్రామికవేత్తలను ఆహ్వానం

**అబుదాబి, అక్టోబర్ 23(ఎల్లో సింగం):** రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించేందుకు, విశాఖలో నవంబర్ 14, 15 తేదీల్లో నిర్వహించే సీఐఐ భాగస్వామ్య సదస్సుకు పారిశ్రామికవేత్తలను ఆహ్వానించేందుకు ఉద్దేశించిన యూఏఈలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మూడు రోజుల పర్యటన శుక్రవారంతో ముగియనుంది. పర్యటన చివరి రోజూ యూఏఈ లోని ప్రముఖ అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులతో సీఎం వరుసగా భేటీ కానున్నారు. ఉదయం యుఏఈ విదేశీ వాణిజ్య మంత్రి థానీ బిన్ అహ్మద్ అల్ జయూదీతో భేటీ అవుతారు. అనంతరం యుఏఈ ఆర్థిక, పర్యాటక మంత్రి అబ్దుల్లా బిన్ తూక్ అల్ మార్రీతో ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై చర్చిస్తారు. అలాగే, ఎమిరేట్స్ ఎయిర్‌లైన్ ఛైర్మన్, సీఈఓ షేక్ అహ్మద్ బిన్ సయీద్ అల్ మక్తూమ్ తో సమావేశం అవుతారు. మధ్యాహ్నం దుబాయ్‌లోని గ్రాండ్ హయత్ హోటల్‌లో  పెట్టుబడిదారులతో సమావేశం కానున్నారు. దుబాయ్ వర్చువల్ అసెట్స్ రెగ్యులేటరీ అథారిటీ వైస్ ఛైర్‌పర్సన్ దీప రాజా కార్బన్, క్రౌన్ ఎల్ఎన్‌జీ సీఈవో స్వపన్ కటారియా, కార్బోనాటిక్, ట్రిస్టార్ గ్రూప్, ఆస్టర్ గ్రూప్ ప్రతినిధులతోనూ చర్చలు జరుపుతారు. ఎల్ఎన్‌జీ, లిక్విడ్ పెట్రోలియం, హెల్త్‌కేర్, వర్చువల్ అసెట్స్ వంటి రంగాల్లో పెట్టుబడి అవకాశాలను సీఎం వివరించనున్నారు. సాయంత్రం బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొంటారు. దీనికి ఎమిరేట్స్ పోస్ట్ గ్రూప్, దమాక్ ప్రాపర్టీస్, బ్రూక్‌ఫీల్డ్ ప్రైవేట్ క్యాపిటల్, డమాక్ గ్రూప్, గ్లోబల్ వెంచర్స్, బ్రిడ్జ్ ఇన్వెస్ట్‌మెంట్ గ్రూప్ తదితర కంపెనీల ప్రతినిధులు హాజరుకానున్నారు. అనంతరం దుబాయ్ లోని మెరిడియన్ హోటల్‌లో ప్రవాస తెలుగు వారితో జరిగే ఏపీ డయాస్పోరా సమావేశానికి హాజరై ప్రసంగిస్తారు. దుబాయ్, గల్ఫ్ దేశాల్లోని తెలుగువారు ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున తరలి రానున్నారు. అనంతరం ముఖ్యమంత్రి రాత్రికి స్వదేశానికి తిరిగి ప్రయాణం అవుతారు.

# ఏపీలో భారీవర్షాలపై దుబాయ్ నుంచి సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్

- అప్రమత్తంగా ఉండాలని యంత్రాంగానికి ఆదేశాలు
- ప్రభావిత జిల్లాలకు అత్యవసర నిధులు మంజూరు

**అమరావతి, అక్టోబరు 23(ఎల్లో సింగం):** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై దుబాయ్ నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రులు, అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షప్రభావిత జిల్లాలు నెల్లూరు, ప్రకాశం, కడప, తిరుపతి, అన్నమయ్య తదితర జిల్లాల పరిస్థితిపై మంత్రులు, సీఎస్, కలెక్టర్లు, ఆర్టీజీఎస్ అధికారులతో ముఖ్యమంత్రి మాట్లాడారు. అల్పపీడనం ప్రభావంతో భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాల్లో యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భారీవర్షాల కారణంగా తీవ్రంగా ప్రభావితం అయిన నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాలకు రూ.2 కోట్ల చొప్పున, మిగతా వర్ష ప్రభావిత జిల్లాలకు రూ.1 కోటి చొప్పున అత్యవసర నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కడప, నెల్లూరు, ప్రకాశం, తిరుపతి జిల్లాలకు ఎస్డీఆర్ బృందాలను, నెల్లూరు జిల్లాలో ఎన్డీఆర్ఎఫ్ బృందాలను తక్షణం మోహరించాలని ముఖ్యమంత్రి సూచనలిచ్చారు. ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరక్కుండా చర్యలు తీసుకోవాలని సీఎం దిశానిర్దేశం చేశారు. రెవెన్యూ, డిజాస్టర్, పోలీస్, ఇరిగేషన్, మున్సిపల్, రహదారులు, భవనాలు, విద్యుత్ శాఖలు సమన్వయంతో పనిచేయాలనీ ముఖ్యమంత్రి సూచించారు. భారీ వర్షాలతో నీట మునిగిన లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పునరావాస కేంద్రాల్లో బాధితులకు ఆహారం, పిల్లలకు పాలు లాంటి ఆహారపదార్థాలను అందుబాటులో ఉంచాలన్నారు. దక్షణ కోస్తా, రాయలసీమ జిల్లాలలో ఇప్పటికే కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్టు జిల్లా కలెక్టర్లు ముఖ్యమంత్రికి వివరించారు. తీవ్ర వర్షాల కారణంగా కాలువ, చెరువు గట్లకు గండ్లు పడకుండా బలహీనంగా ఉన్న చోట్ల పటిష్ట పరచాలని సీఎం అధికారులకు సూచనలు ఇచ్చారు. అంటువ్యాధులు వ్యాపించకుండా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని ఆదేశించారు. అలాగే పంట నష్టం జరక్కుండా చూడాలని సీఎం సూచనలిచ్చారు. ఎగువ నుంచి వస్తున్న నీటి ప్రవాహాలతో చెరువులు నింపేందుకు చర్యలు చేపట్టాలని సీఎం పేర్కొన్నారు.



# ఫుడ్ ప్రాసెసింగ్, ఎనర్జీ రంగాల్లో పెట్టుబడులకు పిలుపు




**- రాష్ట్రంలో కోకో ఉత్పత్తి బాగుంది..**
**- గ్రీన్ ఎనర్జీ, చాక్లెట్ పరిశ్రమ స్థాపనపై చర్చలు**
**- అబుదాబీ పారిశ్రామికవేత్తలతో వరుస భేటీలు**
**- విశాఖ పెట్టుబడి సదస్సుకు గల్ఫ్ ఇండస్ట్రీల ఆహ్వానం**

**అబుదాబి, అక్టోబర్ 23(ఎల్లో సింగం):** యూఏఈలోని రెండోరోజు పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు అబుదాబిలోని వివిధ పారిశ్రామికవేత్తలతో వన్ టూ వన్ సమావేశాలు నిర్వహించారు. రాష్ట్రంలో వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టడానికి ఏయే ప్రాంతాలు అనుకూలంగా ఉంటాయనే అంశాలను పారిశ్రామికవేత్తలకు వివరించారు. ఫుడ్ ప్రాసెసింగ్, ఎనర్జీ వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని కోరారు. అపెక్స్ ఇన్వెస్ట్మెంట్స్, మస్దార్, అగ్తియా గ్రూప్, లులు గ్రూప్ వంటి సంస్థలకు చెందిన ప్రతినిధులతో సీఎం చంద్రబాబు విడివిడిగా భేటీ అయ్యారు. ఎనర్జీ రంగంలో పెట్టుబడులు పెట్టాలని అపెక్స్ ఇన్వెస్టిమెంట్ ఛైర్మన్ ఖలీఫా ఖౌరీ, మస్దార్ సీఈఓ మొహమ్మద్ జమీల్ అల్ రమాహీని ముఖ్యమంత్రి కోరారు. విశాఖలో అతి పెద్ద గూగుల్ డేటా సెంటర్ వస్తున్న నేపథ్యంలో గ్రీన్ ఎనర్జీపై ఫోకస్ పెట్టామని అపెక్స్, మస్దార్ సంస్థల ప్రతినిధులకు సీఎం వివరించారు.

ఈ క్రమంలో బ్యాటరీ స్టోరేజ్ రంగంలో పెట్టుబడులపై అపెక్స్ ప్రతినిధులు చర్చించారు. సూపర్ కెపాసిటర్స్ రంగంలో పేరొందిన అపెక్స్ సంస్థను ఆ రంగంలో పెట్టుబడులు పెట్టాలని సీఎం ఆహ్వానించారు. ఈ మేరకు సూపర్ కెపాసిటర్ ఉత్పత్తులను రాష్ట్రానికి పంపాలని అపెక్స్ ప్రతినిధులను సీఎం కోరిన మీదట...సూపర్ కెపాసిటర్ ప్రొడెక్టును పంపేందుకు అపెక్స్ ప్రతినిధులు అంగీకరించారు. ఇక ఆతిథ్య రంగంలోనూ పెట్టుబడులు పెట్టాలని ఎపెక్స్ సంస్థను సీఎం ఆహ్వానించారు. సౌర, పవన, గ్రీన్ హైడ్రోజన్, బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టాలని మస్దార్ సీఈఓను చంద్రబాబు ఆహ్వానించారు. ఇక అగ్తియా గ్రూప్ సీఈఓతో సల్మీన్ అలమేరీ, లులు గ్రూప్ ఛైర్మన్ యూసఫ్ అలీతో జరిపిన వేర్వేరు భేటీల్లో ఫుడ్ ప్రాసెస్ రంగంలో పెట్టుబడులు పెట్టాలని ఆ రెండు సంస్థలను సీఎం ఆహ్వానించారు. ఏపీలో కోకో ఉత్పత్తి బాగుంటుందని... తమ దగ్గర చాక్లెట్ పరిశ్రమ పెట్టే అంశంపై ఆలోచన చేయాలని ముఖ్యమంత్రి అగ్తియా గ్రూప్ కు సూచించారు. అలాగే గల్ఫ్ దేశాల నుంచి పారిశ్రామిక వేత్తలను తీసుకుని విశాఖ పెట్టుబడుల సదస్సుకు రావాలని సీఎం ఆహ్వానించారు.







# కర్నూలు ఘోర బస్సు ప్రమాదం

## 11 మంది సజీవదహనం - సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ దిగ్భ్రాంతి






**కర్నూలు, అక్టోబర్ 24(ఎల్లో సింగం):** కర్నూలు జిల్లాలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఘోర అగ్నిప్రమాదానికి గురై, పలువురు ప్రయాణికులు సజీవదహనం అయ్యారు. ఈ దారుణ సంఘటన చిన్నటేకూరు, కల్లూరు మండలం వద్ద శుక్రవారం తెల్లవారుజామున సుమారు 3.30 గంటలకు జరిగింది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ (%ణణ01 చీ%9490) బస్సు ఒక బైక్‌ను ఢీకొట్టిన తర్వాత ఆ బైక్ బస్సు కిందకు వెళ్లి పేలుడు సంభవించడంతో మంటలు ఒక్కసారిగా వ్యాపించాయి. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 40 మంది ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు తెలిపారు.

మంటలు విస్తరించడంతో కొందరు ప్రయాణికులు ఎమర్జెన్సీ ఎగ్జిట్ ద్వారా బయటకు వచ్చారు. కొందరు క్షతగాత్రులను కర్నూలు ఆసుపత్రికి తరలించి అత్యవసర వైద్యసేవలు అందించారు. ప్రస్తుతంలో మొత్తం 19 మంది ప్రయాణికులు సురక్షితంగా ఉన్నట్లు గుర్తించబడ్డారు. కాగా, 11 మంది మృతదేహాలు వెలికితీశాయి, ఇంకా 10 మంది అస్పష్టంగా ఉన్నారని అధికారులు తెలిపారు.

ఈ ఘోర ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు అవసరమైన అన్ని సహాయ చర్యలు ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. దుబాయ్ పర్యటనలో ఉన్న సీఎంకు అధికారులు వెంటనే ఘటన వివరాలు అందించారు. వెంటనే రాష్ట్ర ముఖ్య కార్యదర్శి, డీజీపీ, ఇతర ఉన్నతాధికారులతో మాట్లాడి, బాధితులకు అత్యవసర సహాయం అందించాలని, మృతుల సంఖ్య పెరగకుండా తక్షణమే చర్యలు చేపట్టమని ఆదేశించారు.

హోంమంత్రి వంగలపూడి అనిత కూడా ఘటనా స్థలానికి వెళ్లి డీజీపీ, ఇంటెలిజెన్స్ చీఫ్, ఎస్పీ, అగ్నిమాపక డీజీతో వివరాలు సేకరించారు. హోంమంత్రికి మొత్తం 44 మంది ప్రయాణికులు ఉన్నారు, అందులో 18 మంది సురక్షితంగారని అధికారులు తెలిపారు. ఈ ఘోర ఘటన ప్రైవేట్ బస్సుల భద్రతా ప్రమాణాలపై పెద్ద ప్రశ్నలను రేకెత్తిస్తోంది. రాత్రి సమయంలో ప్రయాణికులు నిద్రలో ఉన్నప్పుడు జరిగిన ప్రమాదం భవిష్యత్తులో నివారించడానికి బస్సుల భద్రతా మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయడం అత్యవసరం అని అధికారులు సూచించారు.

# ఏపీలో విద్యా విప్లవం

- వరల్డ్ క్లాస్ ఎడ్యుకేషన్ లక్ష్యంగా విప్లవాత్మక సంస్కరణలు
- విద్యార్థులను భవిష్యత్ నైపుణ్యాలకు సిద్ధం చేసేందుకు లీప్ విధానం
- మెల్‌బోర్న్ ఎడ్యుకేషన్ రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి లోకేష్



**ఆస్ట్రేలియా/మెల్‌బోర్న్ అక్టోబర్ 24(ఎల్లో సింగం):** ఆంధ్రప్రదేశ్ లో 2029 నాటికి ప్రపంచస్థాయి విద్యా వ్యవస్థను తయారుచేయడమే లక్ష్యంగా పలు విప్లవాత్మక సంస్కరణలు చేపట్టామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఆస్ట్రేలియా ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ కమిషన్ (Astrade) ఆధ్వర్యాన మెల్‌బోర్న్ లో నిర్వహించిన ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ రౌండ్ టేబుల్ సమావేశానికి మంత్రి లోకేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో స్టడీ మెల్‌బోర్న్, విక్టోరియన్ ఎడ్యుకేషన్, స్కిల్ ఇనిస్టిట్యూషన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... విద్యార్థుల్లో అభ్యసన ఫలితాలను మెరుగుపర్చడమే లక్ష్యంగా లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (LEAP) కార్యక్రమాన్ని ఈ ఏడాది నుంచే అమలు చేస్తున్నాం. మేం అమలు చేస్తున్న లీప్ కార్యక్రమం విద్యారంగంలో కొత్త తరానికి మార్గదర్శకత్వం వహిస్తోంది. అంతర్జాతీయస్థాయి ఉత్తమ బోధనా పద్ధతుల ద్వారా విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కృషిచేస్తున్నాం.

21వ శతాబ్దపు నైపుణ్యాలకు విద్యార్థులను సన్నద్ధం చేయడమే మా లక్ష్యం. సాంప్రదాయ విధానాలకు స్వస్తి చెబుతూ... ఆట ఆధారిత పాఠ్యాంశాలు, ఏఐ ఆధారిత పరిష్కారాలతో బోధనా శిక్షణ, ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ (FLN) వంటి వినూత్న కార్యక్రమాలను లీప్ ప్రోగ్రామ్ లో అమలు చేస్తున్నాం. ఏఐ, ఇతర అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాల ద్వారా విద్యార్థులను టెక్నికల్, లీడర్ షిప్, రియల్ లైఫ్ నైపుణ్యాలతో సన్నద్ధం చేయడానికి ఫలితాల ఆధారిత విధానం అమలుకు శ్రీకారం చుట్టాం. NEP 2020 లక్ష్యాలకు అనుగుణంగా సవరించిన పాఠ్యాంశాలు, భవిష్యత్ నైపుణ్యాలు, డిజిటల్ ఎడ్యుకేషన్ ద్వారా సమగ్ర అభ్యాసం కొత్త విధానంలో అంతర్భాగంగా ఉన్నాయని చెప్పారు. అన్ని స్థాయిల్లో నైతిక విలువలకు పెద్దపీట వేస్తూ ప్రత్యేకంగా పాఠ్యాంశాలు ప్రవేశపెట్టామని మంత్రి లోకేష్ తెలిపారు.

స్టడీ మెల్‌బోర్న్ ప్రతినిధులు మాట్లాడుతూ... ప్రతి ఏటా 170 దేశాల నుంచి 1.75 లక్షల మందికి పైగా అంతర్జాతీయ విద్యార్థులు విద్యాభ్యాసం కోసం విక్టోరియా వస్తున్నారని తెలిపారు.

ముఖ్యంగా చైనా, భారత్, వియత్నాం, నేపాల్ నుంచి పెద్దసంఖ్యలో విద్యార్థులు వస్తున్నట్లు చెప్పారు. వీరిద్వారా విక్టోరియా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు $12.6 బిలియన్ల ఆదాయం లభిస్తుందని అన్నారు. ఆస్ట్రేలియాలో పోస్ట్ స్టడీ పని అవకాశాలను కోరుకునే విద్యార్థులకు విక్టోరియా గమ్యస్థానంగా ఉందని తెలిపారు. ఆవిష్కరణ, పరిశోధన, సృజనాత్మకతలకు పెద్దపీట వేస్తూ... విక్టోరియాలో చదువుతో పాటు స్కాలర్ షిప్ లు, పని అవకాశాలు వంటి ప్రోత్సాహకాలు అందిస్తున్నామని చెప్పారు.

ఆస్ట్రేలియా అంతర్జాతీయ విద్యార్థులకు విక్టోరియా నెం.1 గమ్యస్థాంగా ఉంది. హైక్వాలిటీ ఎడ్యుకేషన్, కల్చరల్ డైవర్సిటీ, ఉత్సాహభరితమైన జీవనశైలి తమ ప్రత్యేకతలని తెలిపారు. వరల్డ్ మోస్ట్ లివబుల్ సిటీల్లో మెల్ బోర్న్ నెం.1 ర్యాంకు సాధించిందని స్టడీ మెల్‌బోర్న్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెల్‌బోర్న్ యూనివర్సిటీ, మోనాష్ యూనివర్సిటీ, స్విన్ బర్న్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ, ఆర్ఎంఐటీ యూనివర్సిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏపీలో హెరిటేజ్ టూరిజం అభివృద్ధికి సహకారం అందించండి

**క్రికెట్, హాకీల్లో ఉమ్మడి శిక్షణా శిబిరాలు, ఫ్రెండ్లీ మ్యాచ్ లు నిర్వహించండి - విక్టోరియా టూరిజం, స్పోర్ట్స్ శాఖల మంత్రి స్టీవ్ డిమోపౌలోస్‌తో లోకేష్ భేటీ**



**ఆస్ట్రేలియా/మెల్‌బోర్న్ అక్టోబర్ 23(ఎల్లో సింగం):** విక్టోరియా రాష్ట్ర పర్యావరణ, టూరిజం, స్పోర్ట్స్ శాఖల మంత్రి స్టీవ్ డిమోపౌలోస్ ను రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మెల్‌బోర్న్‌లో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... వారసత్వ పర్యాటకంలో విక్టోరియా ప్రపంచ ప్రసిద్ధి చెందింది. ఆంధ్రప్రదేశ్‌లో పాపికొండలు, విశాఖ బీచ్ వంటి సుందరమైన ప్రదేశాలు ఉన్నాయి. గ్రేట్ ఓషన్ రోడ్ తరహా పర్యావరణ బ్రాండింగ్‌కు విక్టోరియా నైపుణ్యాన్ని ఏపీకి అందించండి. ఆంధ్రప్రదేశ్ పర్యాటకశాఖతో కలిసి హెరిటేజ్ టూరిజం, మార్కెటింగ్, ఎకో సర్టిఫికేషన్ పై కలిసి పనిచేయండి.

ఆంధ్రప్రదేశ్ లో 1053 కి.మీ.ల సువిశాల తీరం ఉంది. విక్టోరియా పోర్టు ఫిలిప్ బే ప్రాజెక్టు తరహాలో వాతావరణ సాంకేతికతను ఉపయోగించి ఏపీలో తీరప్రాంత స్థితిస్థాపకతపై ఉమ్మడి పరిశోధన, అభివృద్ధి (ఆర్ & డి) కార్యక్రమాలు చేపట్టండి. విక్టోరియా సర్క్యులర్ ఎకానమీకి చేయూతనిస్తున్న వ్యర్థాల నిర్వహణ, కార్బన్ న్యూట్రల్ టూరిజం తరహా ప్రాజెక్టులపై ఆంధ్రప్రదేశ్ తో కలిసి పనిచేయండి. విక్టోరియా మెల్‌బోర్న్ గ్రాండ్ ప్రిక్స్ తరహాలో ఆంధ్రప్రదేశ్ లో గ్లోబల్ ఈవెంట్ల నిర్వహణకు సహకారం అందించండి. ఏపీలోని ఈవెంట్ మేనేజ్ మెంట్ నిపుణులకు శిక్షణా కార్యక్రమాలు చేపట్టండి.

ఆంధ్రప్రదేశ్/విక్టోరియాలలో క్రికెట్, హాకీ వంటి క్రీడలకు సంబంధించి ఉమ్మడి శిక్షణా శిబిరాలు, స్నేహపూర్వక మ్యాచ్ లు నిర్వహించండి. స్పోర్ట్స్ సైన్స్ పై ఏపీ–విక్టోరియా నడుమ స్టూడెంట్ ఎక్స్ఛేంజి కార్యక్రమాలకు సహకారం అందించండి. విక్టోరియా అడ్వెంచర్ టూరిజం గవర్నెన్స్ (ఆల్పిన్ నేషనల్ పార్క్) తరహాలో ఆంధ్రప్రదేశ్ లోని అరకు (ట్రెక్కింగ్), పులికాట్ (వాటర్ స్పోర్ట్స్) అభివృద్ధికి చేయూతనివ్వండి. విక్టోరియా సంస్థల ద్వారా అడ్వెంచర్ గైడ్స్/ రేంజర్ల సర్టిఫికేషన్, నైపుణ్యాభివృద్ధికి సహకారం అందించండి. విక్టోరియాలోని ఆఫ్ షోర్ విండ్, సోలార్ రెన్యువబుల్ ప్రాజెక్టులు విజయవంతంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో ఏపీలో యువతకు గ్రీన్ జాబ్స్ పై స్కిల్ డెవలప్ మంట్ కార్యక్రమాలకు సహకారం అందించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.

# ఫార్మసీ, పారామెడికల్ కోర్సుల్లో పాఠ్య ప్రణాళికల అభివృద్ధికి సహకరించండి

**గ్రామీణ ఆరోగ్య సంరక్షణ, తాగునీటి సరఫరాపై ఉమ్మడి పరిశోధనలు చేపట్టండి - టాస్మానియా యూనివర్సిటీ ప్రతినిధులతో మంత్రి నారా లోకేష్ భేటీ**



**ఆస్ట్రేలియా/మెల్‌బోర్న్ అక్టోబర్ 23(ఎల్లో సింగం):** యూనివర్సిటీ ఆఫ్ టాస్మానియా (UTAS)ను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సందర్శించారు. మంత్రి లోకేష్ కు యూనివర్సిటీ డిప్యూటీ వైస్ ఛాన్సలర్ (అకడమిక్) ప్రొఫెసర్ నటాలీ బ్రౌన్, స్కూల్ ఆఫ్ ఫార్మసీ అండ్ ఫార్మకాలజీ అధిపతి ప్రొఫెసర్ గ్లెన్ జాకబ్సన్ లు లోకేష్ కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టాస్మానియా విశ్వవిద్యాలయ డిప్యూటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ నటాలి బ్రౌన్ మాట్లాడుతూ... తమ యూనివర్సిటీకి టాస్మానియా, హొబర్ట్, లాన్సెస్టన్, సిడ్నీలలో క్యాంపస్ లు ఉన్నాయని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా టాప్ 2% (QS 2025)లో టాస్మానియా ఉంది, యూనివర్సిటీలో మొత్తం 40వేలమందికి పైగా విద్యనభ్యసిస్తుండగా, అందులో 15వేలమంది అంతర్జాతీయ విద్యార్థులు. ఆస్ట్రేలియా క్లైమటిక్ యాక్షన్ (ది ఇంపాక్ట్ ర్యాంకింగ్), మెరైన్/అంటార్కిటిక్ సైన్స్, ఓషనోగ్రఫీలో ప్రపంచవ్యాప్తంగా తమ యూనివర్సిటీ నెం.1 స్థానంలో ఉందని చెప్పారు. ఫార్మసీ, నర్సింగ్ గ్రామీణ ఆరోగ్యం, వ్యవసాయ రంగాల్లో వివిధ కోర్సులు నిర్వహిస్తున్నాం.

గత ఏడాది మా యూనివర్సిటీలో 1500 మంది భారతీయ విద్యార్థులు ఐటి, ఇంజనీరింగ్, హెల్త్ సైన్స్, బిజినెస్ కోర్సుల్లో చేరారు. భారతీయ విద్యార్థులకు టాస్మానియన్ ఇంటర్నేషనల్ స్కాలర్ షిప్ లు అందిస్తున్నాం. రెన్యువబుల్ ఎనర్జీ, వాతావరణ స్థితిస్థాపకతపై ఐఐటిలతో కలసి ఉమ్మడి ప్రాజెక్టులు చేపట్టాం. భారతీయ విశ్వవిద్యాలయాలతో కలసి ఇంజనీరింగ్ క్రెడిట్ ట్రాన్స్ ఫర్స్ వంటి పాత్ వే కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. భారతీయ విద్యార్థులకు టాస్మానియన్ పరిశ్రమల్లో ఇంటర్న్ షిప్ కల్పిస్తున్నాం. మా యూనివర్సిటీలో విద్యనభ్యసించిన 5వేలమందికిపైగా పూర్వవిద్యార్థులు ఇన్ఫోసిస్, టిసిఎస్, అపోలో హాస్పటల్స్ వంటి సంస్థల్లో కీలకస్థానాల్లో పనిచేస్తున్నారు. నర్సింగ్ విద్యకు సంబంధించి కేరళలతో పలు భారత రాష్ట్రాలతో అవగాహన ఒప్పందాలు చేసుకున్నామని డిప్యూటీ వైస్ ఛాన్సలర్ నటాలీ బ్రౌన్ తెలిపారు.

మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా (ఆస్ట్రేలియాలో అమలు చేస్తున్న కఠిన అక్రిడేషన్ వ్యవస్థల తరహాలో) ఆంధ్రప్రదేశ్ లో ఫార్మసీ, పారామెడికల్ కోర్సుల్లో పాఠ్య ప్రణాళికల అభివృద్ధికి (urriculum Development) సహకారం అందించండి. ఆయా కోర్సులకు సంబంధించిన శిక్షణలో డిజిటల్ హెల్త్ టూల్స్ (AI, టెలిమెడిసిన్) అనుసంధానించండి. ఆంధ్రప్రదేశ్ లోని వైద్య కళాశాలలు, స్కిల్ యూనివర్సిటీకి టాస్మానియా వర్సిటీ ఫార్మా/హెల్త్ కే నెట్ వర్క్ ను అందించి పరిశ్రమ భాగస్వామ్యాలకు సహకరించండి. గ్రామీణ ఆరోగ్య సంరక్షణ, తాగునీటి సరఫరాపై ఎపిలోని గిరిజన ప్రాంతాలు, టాస్మానియా మారుమూల కమ్యూనిటీలపై దృష్టిసారిస్తూ ఉమ్మడి పరిశోధనలు నిర్వహించండి. ఎపిలోని నర్సింగ్, ఫార్మసీ విద్యార్థుల కోసం స్టూడెంట్/ఫ్యాకల్టీ ఎక్స్ఛేంజి కార్యక్రమాలు చేపట్టండి. ఎపిలో జర్మన్ భాష ఆధారిత నర్సింగ్ ప్రోగ్రామ్ మాదిరిగా ఆస్ట్రేలియా మా విద్యార్థుల ప్లేస్ మెంట్ కోసం స్కిల్ సర్టిఫికేషన్ ప్రోగ్రామ్ లను నిర్వహించండి. ఆస్ట్రేలియా అర్హతలకు అనుగుణంగా ఎపి ఫార్మసీ విద్యార్థుల స్కిల్ సర్టిఫికేషన్స్ ను బెంచ్ మార్కు చేయాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు.

# భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండండి

## ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండండి

- టెలికాన్ఫరెన్స్ లో మున్సిపల్ శాఖ అధికారులకు, కమిషనర్లకు సూచించిన రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ
- నెల్లూరు నుండి టెలి కాన్ఫరెన్స్ లో అధికారులకు సూచనలు చేసిన మంత్రి
- లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలని ఆదేశాలు
- ఎక్కడ కూడా అధికారులు సిబ్బంది నిర్లక్ష్యం వహించకుండా అందుబాటులో ఉండాలని సూచన

ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలపై రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు శ్రీ డాక్టర్ పొంగూరు నారాయణ గారు గురువారం మున్సిపల్ కమిషనర్లను అప్రమత్తం చేశారు. నెల్లూరులోని మంత్రి క్యాంపు కార్యాలయం నుండి మున్సిపల్ కమిషనర్లు, ఉన్నతాధికారులతో మంత్రి టెలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, డైరెక్టర్ సంపత్ కుమార్, మున్సిపల్ కమిషనర్లు టెలి కాన్ఫరెన్స్ లో పాల్గొని మంత్రికి ఆయా ప్రాంతాల్లోని పరిస్థితిని వివరించారు. వర్షాల నేపథ్యంలో పటిష్ట ఆయా ప్రాంతాల్లోని పరిస్థితిని వివరించారు. చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎలాంటి పరిస్థితులు నైనా ఎదుర్కునేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగూరు నారాయణ గారు మాట్లాడుతూ వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బంది లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు తొలగిస్తూ ఉండాలని సూచించారు. ఇంజనీరింగ్ , పారిశుధ్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని తెలియజేశారు. వర్షాల కారణంగా తాగునీరు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అన్ని మున్సిపాలిటీల్లో 24 గంటలు పనిచేసేలా కాల్ సెంటర్ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ముందస్తు జాగ్రత్తగా ప్రైవేట్ మినరల్ వాటర్ ప్లాంట్ లను కూడా ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలన్నారు. పోలీసు, వైద్యారోగ్య శాఖ సిబ్బందితో సమన్వయం చేసుకుని ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని మంత్రి నారాయణ అధికారులకు సూచించారు.



# టిడిపిలో కష్టపడి పని చేసిన వారికి తగిన గుర్తింపు

- -కార్యకర్తలతో సమావేశం నిర్వహించిన రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు శ్రీ డాక్టర్ పొంగూరు నారాయణ
- -కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన మంత్రి





కష్టపడి పని చేసిన కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ తగిన గుర్తింపుని ఇస్తుందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు శ్రీ డాక్టర్ పొంగూరు నారాయణ గారు తెలియజేశారు. నెల్లూరు చింతారెడ్డిపాలెంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి నారాయణ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా డివిజన్ల ఇన్చార్జిలు కార్యకర్తలతోమంత్రినారాయణ ప్రత్యేకంగా మాట్లాడారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలంటూ డివిజన్ ఇన్చార్జి లకు మంత్రి దిశ నిర్దేశం చేశారు. కమిటీల నియామకంపై కార్యకర్తలకు నాయకులకు మంత్రి నారాయణ క్లారిటీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీలో కష్టపడి పని చేసిన కార్యకర్తలకు నాయకులకు ఎల్లప్పుడూ తగిన గుర్తింపు ఉంటుందని తెలియజేశారు. కష్టపడి పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలంటూ మంత్రి సూచించారు. రానున్న వర్షాలు నేపథ్యంలో కార్యకర్తలు ఎల్లప్పుడూ ప్రజలకి అందుబాటులో ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరపు సుబ్బారావు ,మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జడ్పిటిసి విజేత రెడ్డి, టిడిపి నెల్లూరు నగర అధ్యక్షుడు మామిడాల మధు, అన్ని డివిజన్ల అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్, టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ మద్యం ఫార్ములా తాడేపల్లి ప్యాలెస్ లోనే..

పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:
తమ అవినీతి, అక్రమాలను, పాపాలను ఎదుటి వారిపై నెట్టడంలో జగన్ అండ్ కో పిహెచ్డి చేశారని ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే లితోయక జగదీశ్వరి అన్నారు. నకిలీ మద్యం విషయంలో ఏనుగుల మేతకు చీమల మేతకు ముడి పెట్టాలని వైసీపీ నాయకులు కుట్రలు చేస్తున్నారని, గత ఐదేళ్లు లిక్కర్ మాఫియా నడిపి 3500 కోట్లు దోచుకున్న విషయాన్ని ప్రజల దృష్టి మళ్లించడానికి జగన్ కుట్రలకు ప్లాన్ చేశారని, అందులో భాగంగానే చిత్తూరు జిల్లా ములకలచెరువు, ఇబ్రహీంపట్నం నకిలీ మద్యం అంశం అని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టను దెబ్బతీయాలని ఉద్దేశంతోనే కుట్రపూరితంగా కల్తీ మద్యం ఫార్ములాను తాడేపల్లి ప్యాలెస్ లో తయారు చేశారు. సెప్టెంబర్ 29న ఆఫ్రికాకు వెళ్లేందుకు టికెట్ బుక్ చేసుకున్న జనార్ధన్ రావును 23వ తేదీన జోగి రమేష్ ఇంటికి పిలిపించుకున్నారు. జనార్ధన్ రావు జోగి రమేష్ చిన్ననాటి స్నేహితులు కావడంతో నకిలీ మద్యానికి పక్క ప్రణాళికలు రచించారు. గత ప్రభుత్వంలో మద్యం తయారీ కంపెనీలన్నిటిని జగన్ గుప్పిట్లో పెట్టుకుని జే బ్రాండ్లు మాత్రమే తయారు చేశారు. దీని ద్వారా రాష్ట్రంలో 30 వేల మంది ప్రాణాలు కోల్పోయారు. 30 లక్షల మంది అనారోగ్యానికి గురయ్యారు. గత ఐదేళ్లు సరఫరా చేసిన జే బ్రాండ్లలో విషపూరిత పదార్థాలు ఉన్నట్లు చెన్నై బెంగళూరు అమెరికా ల్యాబ్లు స్పష్టం చేశాయి. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కల్తీ మద్యం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎన్నికల సమయంలో



వైసీపీ నుండి టిడిపిలోకి చేరిన దాసరిపల్లి జయచంద్ర రెడ్డి, కట్ట సురేంద్ర నాయుడు లను వెంటనే పార్టీ నుండి సస్పెండ్ చేసి తగిన విచారణ చేపట్టాలని నిర్ణయించడం జరిగింది. జయ చంద్రారెడ్డి పై పోలీస్ కేసు నమోదు చేయడం కూడా జరిగింది. ఇది ప్రభుత్వ, పార్టీ నిబద్ధతకు నిదర్శనం అని అన్నారు. ఎవరు ఎక్కడో తప్పు చేస్తే దాన్ని ప్రభుత్వానికి పార్టీకి అంటగట్టేలా వైసిపి తప్పుడు ప్రచారం చేస్తుందని, కల్తీ మద్యంలోని వాస్తవాలను బయటకు తీసేందుకు నలుగురు ఐపీఎస్ లతో కూడిన సిట్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జగన్ పాలనలో జంగారెడ్డి గూడెం లోని కల్తీ నాటు సారా తాగి 27 మంది పేదల ప్రాణాలు పోతే కనీసం పోస్టుమార్టం అయినా చేయలేదు. విచారణ జరపకుండా కేసును తప్పుదారి పట్టించారు. నకిలీ మద్యం కేసు పేరుతో రాష్ట్రంలో అలజడి, అశాంతి సృష్టించాలని దానిపై శవ రాజకీయాలు చేయాలని జగన్ అండ్ కో చూస్తున్నారని అన్నారు.

## హౌసింగ్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష...



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
హౌసింగ్ అధికారులతో గురువారం సాయం త్రం బొబ్బిలి కోటలో ఎమ్మెల్యే బేబినాయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే బేబినాయన అధికారుల తో మాట్లాడుతూ బొబ్బిలి పట్టణం మరి యు గ్రామీణ ప్రాంతాలలో ఇప్పటివరకు గృహ నిర్మాణం కోసం ఎంతమంది లోన్ ల కు దరఖాస్తు చేశారని, వారి బిల్లుల చెల్లిం పు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నా రు, బొబ్బిలి పట్టణంలో 158 మంది లబ్ధిదా రులకు లోన్ లు మంజూరు అయ్యాయని త్వరలోనే వారికి బిల్లులు అందించనున్నా మని తెలిపారు. అలానే, నియోజకవర్గ పరి ధిలో ఎవరైనా గృహ నిర్మాణం కోసం హౌసిం గ్ లోన్ కు దరఖాస్తు చేయదలచినవారు వచ్చే నెల 5వ తేదీలోగా ఇంజనీరింగ్ అసి స్టెంటుల ద్వారా సంబంధిత ఫోటోలు అప్లో డ్ చేస్తే, అవి ఏఈ, డీఈ స్థాయి అధికారులు రివ్యూ చేసి వాళ్లకి కూడా లోను మంజూరు చేసి, బిల్లులు విడుదల చేస్తామని తెలిపా రు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఈ ఇంటి ఋణాలు మంజూరు అవుతున్నాయ ని, అర్హులైన ప్రతిఒక్కరికీ హౌసింగ్ లోన్ లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే బేబినాయ న అధికారులకు సూచించారు.

# ఆక్వారంగ అభివృద్ధికి మంత్రి లోకేష్ కృషి అభినందనీయం

- ఆస్ట్రేలియాతో ఆక్వా బంధం ఏపీ రైతులకు కొత్త అవకాశాలకు నాంది
- ఏపీ ఆక్వా ఉత్పత్తుల నాణ్యత పెంపు, ఎగుమతులకు మంత్రి లోకేష్ ప్రాధాన్యం
- అమెరికా అధిక సుంకాల నేపథ్యంలో కొత్త అంతర్జాతీయ మార్కెట్లు అన్వేషించే లోకేష్ దృష్టి ప్రశంసనీయం
- ఆస్ట్రేలియాలో ఏపీ ఆక్వా రైతుల అభివృద్ధి దిశగా మంత్రి లోకేష్ ఆలోచనలకు మంత్రి అచ్చెన్నాయుడు అభినందనలు

అమరావతి, ఎల్లో సింగం

రాష్ట్ర ఆక్వా రంగాన్ని ప్రపంచస్థాయికి తీసుకెళ్లేందుకు మంత్రి నారా లోకేష్ గారు చేస్తున్న కృషి అభినందనీయం అని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు పేర్కొన్నారు. ఆస్ట్రేలియాతో ఆక్వా బంధం కొత్త అవకాశాలకు నాంది కానుందని ఆయన అన్నారు. అమెరికా విధించిన అధిక సుంకాల నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఏపీ ఆక్వా ఉత్పత్తులకు కొత్త మార్కెట్లు కల్పించాలనే లోకేష్ దూరదృష్టి ప్రశంసనీయం అని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఆస్ట్రేలియా పర్యటనలో ఏపీ ఆక్వా రైతుల అభివృద్ధి దిశగా ఆలోచించిన మంత్రి లోకేష్ నిబద్ధతను ఆయన అభినందించారు. ఆక్వా ఉత్పత్తుల నాణ్యత పెంపు, నిల్వ సామర్థ్యం, ప్రాసెసింగ్, కోల్డ్ చైన్, ప్యాకేజింగ్ రంగాల్లో ఆధునిక సాంకేతికతకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల రైతులకు లాభం చేకూరుతుందని తెలిపారు.ఆధునిక సాంకేతికతకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల రైతులకు లాభం చేకూరుతుందని తెలిపారు.ఏపీ సీ ఫుడ్ బ్రాండ్‌కి అంతర్జాతీయ గుర్తింపు తేవాలన్న మంత్రి లోకేష్ సంకల్పం రాష్ట్రానికి గౌరవం తెస్తుందని అన్నారు. రాష్ట్రానికి 1,000 కిలోమీటర్ల విస్తీర్ణం గల సముద్రతీరం ఆక్వా పరిశ్రమకు బలమైన ఆధారమని, ఈ రంగంలో పెట్టుబడులను ఆకర్షించడంలో ప్రభుత్వం చురుకుగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. నైపుణ్యాభివృద్ధి, పరిశోధన, సాంకేతిక రంగాల్లో మంత్రి లోకేష్ చూపుతున్న ప్రగతిశీల ఆలోచనలను ప్రశంసిస్తూ, వెస్ట్రన్ సిడ్నీ వర్సిటీతో సంయుక్త పరిశోధన కార్యక్రమాలకు తీసుకుంటున్న చర్యలు ఆహ్వానించదగినవని అన్నారు. రైతులకు స్మార్ట్ ఫార్మింగ్ టెక్నాలజీ అందించే చర్యలు ప్రశంసనీయం అని వ్యాఖ్యానించారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం పెట్టుబడుల వర్షం కురుస్తోందని, ఆక్వా రంగం అభివృద్ధి ద్వారా వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.



# తెలుగోడి సత్తాని పాన్ ఇండియాకు చూపించిన రికార్డుల బాహుబలి

## డార్లింగ్ ప్రభాస్ కు జన్మదిన శుభాకాంక్షలు - MLA బొండా ఉమ





గురువారం ఉదయం 9:30"గం లకు " సెంట్రల్ నియోజకవర్గం లోని 31వ డివిజన్ గవర్నమెంట్ ప్రెస్ సెంటర్ నందు యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ సిటీ వైడ్ ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు దెందుకూరి మురళీకృష్ణరాజు ఆధ్వర్యంలో యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ జన్మదిన వేడుకలు కేక్ కటింగ్ చీరల పంపిణీ మరియు స్కూల్ పిల్లలకు పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించుకోవడం అయినది...ఈకార్యక్రమానికిముఖ్యఅతిథిగ ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వర రావు గారి విచ్చేసి ముందుగా కేక్ కట్ చేసి పేదవారికి చీరలు స్కూల్ పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేశారు...ఈ సందర్భంగా బొండా ఉమా గారు మాట్లాడుతూ :- ప్రభాస్ పుట్టినరోజు వేడుకలు తెలుగు రాష్ట్రాలకే పరిమితం కాదు, దేశవ్యాప్తంగా ఓవర్సీస్‌లోనూ ఈ బర్త్‌డేను గ్రాండ్ గా సెలబ్రేట్ చేసుకుంటున్నారు అని, ఇది అయన సంపాదించుకున్న పాన్ ఇండియా, పాన్ వరల్డ్ క్రేజ్‌కు నిదర్శమని...ఒకప్పుడు టాలీవుడ్ స్టార్‌గా ఉన్న ప్రభాస్, 'బాహుబలి'తో తన రేంజ్‌ను పూర్తిగా తెలుగు సినిమా ఖ్యాతిని ఖండాంతరాలకు తీసుకెళ్లిన అతి కొద్ది మంది హీరోలలో ఆయన ఒకరు అని, ప్రభాస్ సినిమా వస్తుందంటే, అది ఏ భాషలో అయినా, ఏ దేశంలో అయినా భారీ ఓపెనింగ్స్‌ను రాబడుతు యూఎస్, యూకే, జపాన్ ఇలా ప్రతీ చోటా ప్రభాస్ సినిమాలకు స్పెషల్ ఫాలోయింగ్ ఉంది అని...ప్రభాస్ చేసే ప్రతీ సినిమా ఇప్పుడు సహజంగానే ఒక పాన్ వరల్డ్ ప్రాజెక్ట్‌గా మారిపోతోంది అని, ఈ నెల 31న రాబోతున్న 'బాహుబలి: ది ఎపిక్' రీ రిలీజ్‌పై ఉన్న అంచనాలే దీనికి నిదర్శనం ?ప్రస్తుతం ప్రభాస్ తన ఇమేజ్‌ను ఎంత బ్యాలెన్స్‌డ్‌గా ప్లాన్ చేసుకుంటున్నాడో అర్థమవుతుంది అని, ఒకవైపు 'సలార్ 2', 'కల్కి 2', సందీప్ వంగాతో 'స్పిరిట్', హను రాఘవపూడితో స్పై యాక్షన్ థ్రిల్లర్ వంటి భారీ యాక్షన్ చిత్రాలు చేస్తూనే, మరోవైపు మారుతి దర్శకత్వంలో 'ది రాజా సాబ్' లాంటి రొమాంటిక్ హారర్ కామెడీతో ప్రేక్షకులను అభిమానులను రొమాంటిక్ హారర్ కామెడీతో ప్రేక్షకులను అభిమానులను అలరించనున్నారని, ఆయన చేసేటువంటి సినిమాలు ఆయనకు ఖ్యాతి తేవడంతో పాటు దేశానికీ మంచి పేరును తీసుకొని రావాలని తెలియజేసారు... ఈ కార్యక్రమంలో:- టిడిపి రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ & ఆదర్ కన్స్ట్రక్షన్స్ బోర్డు చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, నున్న నాగేశ్వరరావు, కనకారావు, గుర్రం సుబ్బారావు, బాలకోటయ్య, చంటి, అబ్బులు ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ యువత పాల్గొన్నారు....

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పాస్ పోర్ట్ కార్యాలయం ఏర్పాటు చేయండి

## ఆదార్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ ఇంచార్జ్ ప్రేమ్ దయాళ్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : పాస్ పోర్ట్ ఆఫీస్ ఏర్పాటు చేయాలంటూ భారత ప్రధాని నరేంద్ర మోదీకి రెండు పేజీల లేఖను రాశారు. ఈ సందర్భంగా అలియన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ ఇంచార్జ్ బోడికల ప్రేమ్ దయాళ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక జిల్లాగా ఏర్పడి 10 సంవత్సరాలు గడుస్తున్న నేటి వరకు జిల్లాలో పాస్ పోర్ట్ ఆఫీస్ కూడా లేకపోవడం చాలా బాధాకర విషయం అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంగా ఉండే ప్రజలతో పాటు అనేక మంది మారుమూల ప్రాంత ప్రజలు సైతం విద్యా, ఉపాధి నిమిత్తం ఇతర దేశాలకు ప్రయాణాలు చేసే వారి సంఖ్య గణనీయంగా పెరిగిందని. నేటి వరకు పాస్ పోర్ట్ కు సంబంధించిన పనుల కోసం ఇతర జిల్లాకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా పోస్టాఫీసు నియమాలు రెండవ సవరణ 2025 ఏప్రిల్ నెలలో జారీచేసిన నియమాల ప్రకారం సెప్టెంబర్ 1 తేదీ నుంచి రిజిస్టర్ పోస్ట్ సేవలను స్పీడ్ పోస్ట్ లో విలీనం చేయడం ద్వారా, 30 రూపాయలు ఉండే కనీస చార్జీ 50 నుంచి 60 రూపాయలకు పైగా చార్జీలు వసూలు చేస్తున్నారని. దీని ద్వారా పోస్టల్ శాఖ ద్వారా సేవలు పొందుతున్న సామాన్య ప్రజలకు చాలా భారంగా ఉందని, పెరిగిన చార్జీలను తగ్గించి పాత చార్జీలు అమలు చేయాలని, హెడ్ పోస్ట్ ఆఫీస్ కి ప్రతి రోజు అధిక సంఖ్యలో ప్రజలు రావడం. జిల్లా కేంద్రంగా ఉండడం. ప్రభుత్వ, ప్రైవేటు శాఖలతో పాటు అనేక విభాగాల పోస్టులు చేసే వారు అధికం అవడం, 5నిమిషాల సమయానికి, గంటల తరబడి లైన్ లో వేచి ఉండడం, పలు మార్లు సర్వర్ ప్రాబ్లం లేదా అధిక జనాభా కారణంగా సమయం సరిపోకపోవడం వంటి ఏదో ఒక కారణం చేత సేవల వినియోగం అలస్యం అవుతుందని అన్నారు. దశాబ్దాల కాలంగా పాత కార్యాలయంలో కొనసాగిస్తున్న సేవలకు అనుగుణంగా కార్యాలయాన్ని ఆధునీకరించి సేవల కౌంటర్ లు పెంచి ప్రజలకు మరింత సులభతరంగా సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.



# ఆస్ట్రేలియాలో మంత్రి నారా లోకేష్ ను కలిసిన ఎమ్మెల్యే దగ్గుపాటి తనయుడు

- ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా మెల్‌బోర్న్ యూనివర్సిటీకి వెళ్లిన నారా లోకేష్
- మంత్రి నారా లోకేష్ ని కలిసిన దగ్గుపాటి మణిహాస్
- విద్యాభ్యాసం, యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకున్న నారా లోకేష్
- మంత్రి లోకేష్ పర్యటన గురించి ఆస్ట్రేలియాలో ప్రత్యేకంగా చర్చించుకుంటున్నారన్న మణిహాస్

ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్న ఏపీ ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తనయుడు దగ్గుపాటి మణిహాస్ కలిశారు. ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ లోని యూనివర్సిటీ ఆఫ్ మెల్‌బోర్న్ లో మణిహాస్ కెమికల్ ఇంజనీర్ గా మొదటి సంవత్సరం చదువుతున్నారు. మంత్రి లోకేష్ తన పర్యటనలో భాగంగా మెల్‌బోర్న్ యూనివర్సిటీ కి వెళ్లారు. ఈ నేపథ్యంలో ఆయనకు దగ్గుపాటి మణిహాస్ ఘన స్వాగతం పలికారు. ఎలా చదువుతున్నావ్... ఎలా ఉన్నావ్ అంటూ మణిహాస్ ను నారా లోకేష్ ఆప్యాయంగా పలుకరించారు. ఇక్కడ వాతావరణంకి అలవాటు పడ్డావా...చదువు ఎలా సాగుతతోందంటూ ఆరా తీశారు. బాగా చదివి మన రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా నారా లోకేష్ మణిహాస్ కు సూచించారు. ఆ తర్వాత మెల్‌బోర్న్ యూనివర్సిటీ వీసీ మైఖేల్ వెస్లీ, సీనియర్ అధ్యాపకులతో లోకేష్ భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో నైపుణ్య అభివృద్ధి మరియు ఆవిష్కరణలకు కొత్త మార్గాలను సృష్టించడానికి ఏఐ, సైబర్ సెక్యూరిటీ, ఎల్‌ఓటి, క్వాంటం రీసెర్చ్‌ల గురించి చర్చించారు. ఈ సందర్భంగా మణిహాస్ మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ ను ఆస్ట్రేలియాలో కలవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఆయన రాష్ట్ర అభివృద్ధి కోసం పడుతున్న తపన గురించి ఇక్కడ తెలుగు వారే కాకుండా ఆస్ట్రేలియాలో ప్రముఖులు కూడా చర్చించుకుంటున్నారని మణిహాస్ పేర్కొన్నారు.



# మొపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామీ దేవస్థానంలో

## నాగుల చవితి పూజా ఏర్పాట్లు

కృష్ణాజిల్లా మోపిదేవిల్లో సింగం న్యూస్ ప్రతినిధి:::

మొపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామీ దేవస్థానంలో నాగుల చవితి పూజా ఏర్పాట్లు "కార్తీక మాసం లో విశేష పూజలు నిర్వహిస్తున్నామన్న ఆలయ కార్యనిర్వాహణాధికారి" కృష్ణాజిల్లా మోపిదేవి శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామీ దేవస్థానంలో ఈనెల 22102025 నుండి 20112025 కార్తీక మాసం సందర్భముగా నిత్య గోత్ర నామాలతోనూ,ప్రత్యేక అభిషేకాలుతొనూ పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఆలయ సిబ్బంది, పోలీస్ అధికారులు, హెల్త్ డిపార్ట్మెంట్, వివిధ శాఖల అధికారులు సమిష్టిగా స్వామివారిని దర్శించే భక్తులకు, పూజలు చేసుకునే భక్తులకు, అసౌకర్యాలకు గురికాకుండా తగిన ఏర్పాట్లు చేసామని,25వతేదితెల్లవారు జామున నుండి నాగుల చవితి పూజా కార్యక్రమాన్ని ఏం.ఎల్.ఏ.మండలి బుద్ధ ప్రసాద్ దంపతులుచే తొలి పూజాకార్యక్రం స్వామివారి పుట్టలో పాలు పోసి, స్వామివారికి విశేష అభిషేకం, అనంతరం భక్తులందరికి స్వామీ వారి పూజాకార్యక్రమాలు లో పాల్గొని, స్వామివారిని క్యూ లైన్ ద్వారా దర్శించుకొనేందుకు ఏర్పాట్లు చేశామని, నాగుల చవితి సందర్భంగా ప్రత్యేక దర్శన లేదని,సర్వదర్శనం ద్వారా భక్తులందరు దర్శించుకొనే విలుకల్పిస్తున్నామని, ది: 18112025న స్వామివారికి లక్ష బిల్వార్చన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, అనంతరం మధ్యాహ్నం వీభూది తో స్వామివారికి అభిషేకం నిర్వహిస్తున్నామని, నాగుల చవితికి రాష్ట్రం నలుమూలలనుండి 50వేల మంది భక్తులు దర్శిస్తారన్నారు ఈ కార్తీక



మాసం సందర్భముగా విశేషముగా పూజలు,మొక్కుబడులు భక్తులు చెల్లిస్తున్నారని, మోపిదేవి లో అంతరాలయం లోని స్వామివారు పుట్ట పై శివలింగాకారలో కొలువుతీరి వున్నారన్నారు సంవత్సరానికి "2" సార్లు అంతరాలయంలోని పుట్టలోనుండి స్వామివారు బయటకువచ్చి భక్తులకి దర్శనం నేటికీ ఇస్తూన్నారని,స్వామీ వారి లీలలు,మహత్యంతొ భక్తులు కోరుకున్న కోర్కెలు తీరుస్తూ,భక్తుల పాలిట కొంగుబంగారమై స్వామివారు భక్తులచేత పూజలందుకొంటున్నారని, అందరిపై ఆస్వామివారి అనుగ్రహ కృపాకటాక్షాలు ఉండాలని కోరుకుంటూ ఆలయ ప్రధాన అర్చకులు వేదాశీర్వాదాలందించారు కార్తీకమాసంలొ జరుపుతున్న పూజా కార్యక్రమాల వివరాలను ప్రింట్ మరియు ఎలక్ట్రానికి మీడియా ద్వారా ప్రసారం చేయాలని ప్రెస్ మీట్ ద్వారా తెలియచేయలని కోరారు

# అమరావతి నిర్మాణానికి 116 రూపాయలు సిఆర్డిప అకౌంట్ కి చెల్లించిన గుడివాడ ఆర్కే జూనియర్ కాలేజ్ యాజమాన్యం

కృష్ణాజిల్లా గుడివాడ
ఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి:::





అమరావతి నిర్మాణానికి 116 రూపాయలు సిఆర్డిఏ అకౌంట్ కి చెల్లించిన గుడివాడ ఆర్కే జూనియర్‌కాలేజ్‌యాజమాన్యం, విద్యార్థులు అర్.కే.కాలేజీ యాజమాన్యము మరియు సిబ్బంది మీడియా ద్వారా మాట్లాడుతూ, అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి పిలుపుమేరకు గుడివాడ ఆర్కే జూనియర్ కళాశాల యాజమాన్యం , విద్యార్థులు మరియు సిబ్బంది తమవంతుగా సీ.అర్.డీ.ఏ. ఖాతాకి అమరావతికి జీవం పోద్దాం 116 రూపాయలు సాయం చేద్దాం అనే నినాదంతో అమరావతి నిర్మాణంలో భాగంగా ప్రతి ఒక్కరు 116 రూపాయలు సి.ఆర్డి.ఏ అకౌంట్ కి చెల్లించామని అమరావతి నిర్మాణం లో భాగస్వాములను చేసినందుకు అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి,డాక్టర్ మనోజ్ లకు ధన్యవాదాలు తెలియచేసారు, అమరావతి బ్రాండ్ అంబాసిడర్ తండ్రి డాక్టర్ మనోజ్ మీడియాతో మాట్లాడుతూ , మన కలల రాజధానిని త్వరితగతిన నిర్మించుకుందామని, మన రాష్ట్ర రాజధానిని మనమే నిర్మించుకుంటే మన కండ్ల ఎదుటే మన పిల్లలు ఉంటారని , ఎక్కడో సుదూర ప్రదేశాలకి జీవానోపాధికి వెళ్ళనక్కర్లేదని , అమరావతి రాజధాని నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏ విధంగా కష్టపడుతున్నారో , మన వంతుగా చంద్రన్నకి మద్దత్తు గా నిలిచి ఒక్కొక్కరు 116 రూపాయలు చొప్పున విరాళం చెల్లించి, మన స్నేహితులనికూడా అమరావతి అభివృద్ధికి భాగస్వామ్యం అయ్యేలా వివరించి ఈ చిన్న విరాళాన్ని సిఆర్డిఏ అకౌంట్ కి పంపించటానికి కృషి చెయ్యాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ బాబు , డైరెక్టర్ అనూష , ఉపాధ్యాయులు ,విద్యార్థులు మరియు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ ఫామ్ షెడ్ నిర్మాణ పనులను ప్రారంభించిన

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం



బూర్గంపాడు : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలోని మొరంపల్లి బంజార గ్రామంలో సమీకృత వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించే దిశగా మోడల్ ఫామ్ షెడ్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతుల ఆర్థికాభివృద్ధి దిశగా వ్యవసాయ ఆధారిత అనుబంధ రంగాలను సమీకరించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. రైతులు కూరగాయల సాగుతో పాటు బంతిపువ్వులు, కొర్రమీను చేపల పెంపకం, కౌజు పిట్టల పెంపకం మరియు మేకల పెంపకం వంటి పలు రంగాలను ఒకే ఆవరణలో నిర్వహించడం ద్వారా స్థిరమైన ఆదాయం పొందవచ్చని తెలిపారు.మోడల్ ఫామ్ షెడ్ నిర్మాణం సమీకృత వ్యవసాయం యొక్క ప్రాతినిధ్య మోడల్‌గా నిలుస్తుందని, ఈ ప్రాజెక్ట్‌ను ప్రతి మండలంలో అమలు చేయాలన్న లక్ష్యంతో మొరంపల్లి బంజార గ్రామంలో ప్రారంభించినట్లు కలెక్టర్ వివరించారు. నిర్ణీత ప్రణాళిక ప్రకారం ప్రతి షెడ్‌లో చేపల పెంపకం, కౌజు పిట్టల పెంపకం, మేకల పెంపకం వంటి రంగాలను సమన్వయంగా అభివృద్ధి చేయడంతో పాటు షెడ్డు పరిసరాల్లో కూరగాయలు, పూలు సాగు చేసి రైతులు మరింత లాభదాయకమైన ఆదాయాన్ని పొందగలరని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా పలుగు చేతపట్టి షెడ్ నిర్మాణానికి గుంతను తవ్వి పనులను ప్రారంభించారు. అనంతరం మోడల్ ఫామ్‌లో ఇప్పటికే సాగులో ఉన్న కూరగాయలు, బంతిపువ్వుల పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. సమీకృత వ్యవసాయ పద్ధతులు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలపరుస్తాయని, ముఖ్యంగా యువ రైతులు ఈ పద్ధతులను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.జిల్లాలోని అన్ని మండలాల్లో ఇలాంటి మోడల్ ఫామ్ షెడ్‌లను ఏర్పాటు చేయడం ద్వారా రైతులు వీటి గురించి అవగాహన పొంది, తమ గ్రామాల్లో కూడా ఈ విధానాలను అమలు చేయడం ద్వారా ఆదాయ వనరులను విస్తరించగలరని కలెక్టర్ తెలిపారు. ఇందుకోసం అవసరమైన అవగాహన కార్యక్రమాలు, శిక్షణ శిబిరాలు నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్.డీ.ఏ ఈసీ రాజు, ఏపీఓ వెంకయ్య, ఉపాధి హామీ పథకం ఏపీఓ, ఐకెపి ఏపీఎం, పంచాయతీ సెక్రటరీ, టెక్నికల్ అసిస్టెంట్, మహిళా సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాలతో కుప్పం నియోజకవర్గంలోని రామకుప్పం మండలంలో వెలసిన వల్లీ సమేత సుబ్రహ్మణ్యస్వామి దేవాలయానికి రూ. 3.4 కోట్లతో నిర్మించనున్నారు. ఇందులో భాగంగా నూతన దేవాలయ నిర్మాణానికోసం ఈరోజు కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ భూమి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమంలో కుప్పం నియోజకవర్గం ఇంచార్జ్..APSRTC ఉపాధ్యక్షులు శ్రీ పి ఎస్ మునిరత్నం ,టీటీడీ బోర్డునంబర్ శాంతారామ్ ,కుప్పంనియోజకవర్గం తెలుగుదేశంపార్టీ, ముఖ్యనాయకులు

# డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ కలిసిన పాలకొండ ఎమ్మెల్యేజయకృష్ణ

**సీతంపేట అక్టోబర్ 23(ఎల్లోసింగం)**
పాలకొండ నియోజకవర్గం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లినట్టు స్థానిక జనసేన ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ వెల్లడించారు. జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరిలో గురువారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ని కలిసి అధ్వానంగా మారిన రోడ్ల మరమ్మతులతో పాటు, కీలకమైన తాగునీటి కి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయనకు వినతిపత్రం సమర్పించారు. “పాలకొండ నియోజకవర్గంలో రోడ్ల మరమ్మతులకు, కొత్త రోడ్లు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గారికి నియోజవర్గ రోడ్ల అభివృద్ధి గురించి వినతి పత్రం అందజేయడం జరిగింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గ పరిధిలోని చాలా రోడ్లు అభివృద్ధికి నోచుకోక, నిర్లక్ష్యానికి గురయ్యాయి. గత ప్రభుత్వం కనీసం రోడ్ల మరమ్మతు పనులు కూడా చేపట్టకపోవడంతో అనేక గ్రామాలలో రోడ్లు చాలా అధ్వాన పరిస్థితుల్లో ఉన్నాయి. గత ప్రభుత్వం కనీసం రోడ్ల మరమ్మతు పనులు కూడా చేపట్టకపోవడంతో అనేక గ్రామాలలో రోడ్లు చాలా అధ్వాన పరిస్థితుల్లో ఉన్నాయి. వర్షాలకు నియోజవర్గంలోని గ్రామీణ ప్రాంతాల రోడ్లన్నీ దెబ్బతిన్నాయి ఈ నేపథ్యంలో పంచాయతీరాజ్ శాఖ తరఫున రోడ్ల మరమ్మతుకు, కొత్త రోడ్ల నిర్మాణానికి అధిక నిధులు మంజూరు చేయాలని పవన్ కల్యాణ్ గారిని కోరడం జరిగింది. నియోజకవర్గ పరిధిలోని తాగునీటి సమస్యలు ఎక్కువగా ఉన్నాయని తెలపడం జరిగింది. ముఖ్యంగా రైతులకు సాగునీరు అందించేందుకు జల్ జీవన్ మిషన్ ద్వారా నీటి ప్రాజెక్టులకు పంచాయతీ రాజ్ శాఖ తరపున అనుమతులు ఇవ్వాలని కోరగా.. విషయాలన్నీ విన్న ఉప ముఖ్యమంత్రి పవన్ గారు సానుకూలంగా స్పందిస్తూ, నిధుల మంజూరుకు కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది” అని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ వివరించారు.



## తుంగభద్ర నది తీరా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### హెచ్చరికలు జారీ చేసిన తుంగ భద్రా ఆదికారులు

**హొళగుంద ఎల్లో సింగం న్యూస్**
తుంగభద్ర నది తీరా ప్రాంతాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తుంగభద్ర బోర్డ్ అధికారులు తెలిపారు మాట్లాడుతూ ఎగువన కర్ణాటక ప్రాంతంలో చూస్తున్న భారీ వర్షాలకు హాగుంబె, శివమొగ్గ తీర్థనహళ్లి మలనాడు శృంగేరి తదితర ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు తుంగభద్ర బోర్డు అధికారులు అధికారులు హెచ్చరికలు జారీ చేశారన్నారు తుంగభద్ర జలాశయం స్థాయి 1626.06 అడుగులు 80.00 టీఎంసీలు కాగా, పూర్తి స్థాయి జలాశయం 1633.00 అడుగులు 105.788 టీఎంసీలు. ప్రస్తుతం తుంగభద్ర జలాశయంలోకి ఇన్‌ఫ్లోలు దాదాపు 14,000 క్యూసెక్కులు ఉన్నాయని తుంగభద్ర అధికారులు తెలిపారు తుంగభద్ర ఆనకట్ట నుండి విడుదల చేయడం వల్ల ఇన్‌ఫ్లోలు 25,000 క్యూసెక్కులకు పెరుగుతాయని (12,000 క్యూసెక్కులు విడుదలయ్యాయి) భద్ర ఆనకట్ట (2,000 క్యూసెక్కులు), వరద నది 2,000 క్యూసెక్కులు మరియు తుంగభద్ర జలాశయం పరీవాహక ప్రాంతంలో వర్షం అందువల్ల, జలాశయానికి వచ్చే ప్రవాహాన్ని బట్టి నేడు 24/10/2025



ఉదయం 6:00 గంటల నుండి నదికి నీరు విడుదల చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు ప్రవాహాలు 5000 క్యూసెక్కుల నుండి 20,000 క్యూసెక్కుల వరకు మార్చవచ్చని పక్కనే ఉన్న తుంగభద్ర నది దిగువ గ్రామాలలోని సంబంధిత ప్రజలకు అప్రమత్తంగా ఉండేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని వారు తెలిపారు తుంగభద్ర ఆనకట్ట దిగువన ఉన్న ప్రాంతాలపై ఆందోళన చెందుతున్నవారు అప్రమత్తంగా ఉండాలని వారు కోరుతున్నారు

## రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ కు కోమటిపల్లి విద్యార్థిని ఎంపిక




**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :-**
ఇటీవల జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఎంపిక లో ప్రతిభ కనబరచి వాలీబాల్ అండర్ 17 బాలికల విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు కోమటిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థిని చందనపల్లి రవీనా శ్రీ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయు లు శంబంగి రామమోహన రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.సదరు విద్యార్థి ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయు లు, ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చే స్తూ చి.రవీనా శ్రీ ను, వ్యాయామ ఉపాధ్యా యుని ఎం. రాజేశ్వరి అభినందించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాట్లా డుతూ రాష్ట్రస్థాయిలో కూడా ఉత్తమ ప్రతి భ కనబరిచి విజేతగా నిలవాలని ఆకాంక్షి స్తూ ఆశీర్వదించారు...

## అనుమతి లేని లేఔట్ లు వేస్తే కఠిన చర్యలు తప్పవు

### కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు

**హొళగుంద,ఎల్లో సింగం న్యూస్**
మండలంలోని అనుమతి లేని లేఔట్ లు వేస్తే కఠిన చర్యలు తప్పవని కర్నూల్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా) చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు హెచ్చరించారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ హొళగుంద మండల కేంద్రంలోని అనుమతి లేని లేఔట్ లపై విచారించారు.హొళగుంద మండల కేంద్రంలో 13 అక్రమ లేఔట్ లు గుర్తించామని తెలిపారు.అనుమతి లేకుండా లేఅవుట్ వేసి ప్లాట్లు అమ్ముకుంటున్న వారికి నోటీసులు అందజేస్తామని అన్నారు. నోటీసులు అందుకున్న వారు పది రోజులలో కుడా అప్రూవల్ పొందాలని లేనిపక్షంలో అప్రూవల్ లేని లేఅవుట్లను వేసిన వారిపై కేసులను నమోదు చేసి, చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పంచాయితీ కార్యదర్శులు తమ తమ పంచాయితీ పరిధిలో అక్రమ లేఔట్లను గుర్తించి వాటిని లేఅవుట్లుగా మార్చేందుకు చర్యలు తీసుకోవాలని సూచించామన్నారు.ప్రజలు అనుమతి లేని లేఔట్లలో ప్లాట్లు కొని మోసపోవద్దని అన్నారు. అప్రూవల్ లేని లే అవుట్ల యందు ప్లాటు కొనడం వల్ల త్రాగునీరు, వీధి దీపాలు,డ్రైనేజీ, బ్యాంకు లోన్ వంటి సదుపాయాలు పొందలేరని అన్నారు. దీనిపై పంచాయతీ పరిధిలో కరపత్రాలు, గోడపత్రికలు, మైకు



ప్రచారాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుసరించి లేఅవుట్ అప్రూవల్ చేయించుకోవాలని అన్నారు.నిబంధనల ప్రకారమే ప్లాట్లు ఏర్పాటు చేసి,విక్రయాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్,సర్పంచ్ తనయుడు పంపాపతి, కుడా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడే మెగా జాబ్ మేళా

**-నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి**

**-ఎమ్మెల్యే చిర్రి బాలరాజు**



**ఏలూరు ఎల్లో సింగం**
కొయ్యలగూడెం ప్రకాశం డిగ్రీ కళాశాలలో జరగబోయే మెగా జాబ్ మేళాను తప్పక సద్వినియోగం చేసుకోవాలని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు నిరుద్యోగ యువతను కోరారు. ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఈ మేళాలో నియోజకవర్గంలోని ఏడు మండలాల నుండి నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ జాబ్ మేళాకు పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లమా, డిగ్రీ, డి.ఫార్మసీ, బి.ఫార్మసీ, ఎం.ఫార్మసీ విద్యార్హతలతో అభ్యర్థులు అర్హులని తెలిపారు.ఆసక్తిగల అభ్యర్థులు ముందుగానే రిజిస్ట్రేషన్ చేసుకుని ఉద్యోగ మేళాకు తప్పక హాజరై తమ భవిష్యత్తును మలుచుకోవాలని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సూచించారు.

## కంచర్ల చంద్రశేఖర రావు మనవురాలి ఓణీల అలంకరణ మహోత్సవం

**చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే కూనంనేని, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం**
కొత్తగూడెం : కొత్తగూడెం నియోజకవర్గం, లక్ష్మీదేవిపల్లి మండలం,చాతకొండలోని ఎస్ఎస్ ఫంక్షన్ హాల్ నందు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు మనమరాలు ఓణీల వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు, డాక్టర్ రమేష్ బాబు, సిపిఐ జిల్లా టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు, డాక్టర్ రమేష్ బాబు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాష, పెద్దమ్మతల్లి గుడి చైర్మన్ బాలినేని.నాగేశ్వరావు, కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, నాగేంద్ర త్రివేది, శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ భుక్యా.రాంబాబు, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎండి కరీం పాషా,ఓబీసి జిల్లా సెక్రటరీ బొబ్బాల.వెంకట్ ఉపాధ్యక్షులు ఎండి కరీం యాదవ్,గోబ్రియా నాయక్ చిన్నారిని ఆశీర్వదించారు.



# ప్రజా సమస్యలు పరిష్కారమే నా ఎజెండా

## వినతుల పరిష్కారానికి హామీ ఇచ్చిన విజయ్ చంద్ర

## ప్రజాదర్బార్లో వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర





**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**
ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడమే నా ఎజెండా అని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. గురువారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజలు వినతులు రూపంలోఅందించినసమస్యలనుపరిశీలించి వాటిలో తక్షణమే పరిష్కరించాల్సినవి అక్కడికక్కడే పరిష్కార మార్గాన్ని చూపారు. మరి కొన్ని సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి పూర్తి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పూర్తి స్థాయిలో పరిష్కరించడమేధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. పార్వతీపురం నియోజవర్గంలో ప్రజలు విన్నవించిన ప్రతి సమస్యను తక్షణ పురస్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఇప్పటికే పింఛన్లు, ఇల్లు, రోడ్లు, విద్యుత్ స్తంభాలు, భూసమస్యలు, ఉద్యోగ అవకాశాలు తదితర పలు సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడానికి ఈ ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుందని, దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ముప్పాళ్ళ గ్రామాభివృద్ధికి నారా చంద్రబాబునాయుడు రెండు కోట్ల రూపాయల నిధులు మంజూరు




**నందిగామ ఎల్లో సింగం రిపోర్టార్**
నియోజకవర్గంలోని ముప్పాళ్ళ గ్రామ అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు రెండు కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసినట్లు ఉత్తర్వులు విడుదలయ్యాయి. ఇటీవల నందిగామ నియోజకవర్గ పర్యటనలో భాగంగా ముప్పాళ్ళ గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు సీఎం ఇచ్చిన హామీని నెరవేర్చారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఒక ప్రకటనలో మాట్లాడుతూ ్దేశంలోనే ఉత్తమ గ్రామపంచాయతీగా గుర్తింపు పొందిన ముప్పాళ్ళ గ్రామానికి అదనపు మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం రెండు కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గ్రామ ప్రజల సంక్షేమం, సమగ్రాభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని పేర్కొన్నారు. అలాగే, ముప్పాళ్ళ గ్రామం అభివృద్ధిలో భాగంగా రోడ్లు, తాగునీటి సదుపాయాలు, శానిటేషన్, విద్యా మరియు ఆరోగ్య రంగాలలో ఆధునిక సదుపాయాలు ఏర్పాటు చేసే పనులు త్వరలో ప్రారంభమవుతాయని తెలిపారు. ముప్పాళ్ళ గ్రామ ప్రజలు సీఎం నారా చంద్రబాబు నాయుడు నిర్ణయాన్ని హర్షిస్తూ, తమ గ్రామ అభివృద్ధి పట్ల చూపిన శ్రద్ధకు కృతజ్ఞతలు తెలిపారు.

## "రైతు చెమటతో పండిన పంటను, వరద నీరు క్షణాల్లో కొట్టుకుపోయింది."



**నందలూరు, అక్టోబర్ 23,(ఎల్లో సింగం ప్రతినిధి)**
గత 2 రోజుల నుంచి కురిసిన భారీ వర్షాల కారణంగా నందలూరు మండలం అడపూర్ గ్రామములో నివసిస్తున్న రైతు నాగిరెడ్డి జయచంద్రారెడ్డి దాదాపు 5 ఎకరాల వరి పంట పొలాలు నీటమునిగి తీవ్రంగా దెబ్బతిన్నాయి. రైతు తమ కష్టార్జిత పంటలు నీటిలో మునిగిపోవడంతో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతు జయచంద్రారెడ్డి మాట్లాడుతూ ఒక ఏడాది కష్టపడి వేసిన పంట ఒక్క రోజులో నాశనం అయింది అని. ప్రభుత్వ సహాయం లేకపోతే బతకడం కష్టం అని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు నష్టాన్ని అంచనా వేయడానికి వరి పంట పొలాలు సందర్శించారు అని. స్థానిక ప్రజలు ప్రభుత్వం తక్షణమే పంట నష్టపరిహారం ప్రకటించి నష్టపోయిన రైతులకు సహాయం చేయాలని కోరుతున్నారు.

# రోడ్లపైన పడ్డ గుంతల వద్ద ఒక సెల్ఫీ దిగండి

## కార్యకర్తలకు నాయకులకు పిలుపు ఇచ్చిన జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు

### యాక్టివ్ గా పని చేసే వారిని పార్టీ నాయకత్వం అందర్నీ గమనిస్తుంది గుర్తిస్తుంది. రేగా



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం**
కొత్తగూడెం. ప్రస్తుతం ఉన్న ప్రధాన సమస్య రహదారులపై పెద్ద పెద్ద గుంతలు. ప్రయాణికులను సురక్షితంగా ఇంటికి చేర్చే పరిస్థితి లేదు ఏమైనా నిర్లక్ష్యం వహిస్తే నరకానికి వెళ్లే పరిస్థితి ఉంది ఎక్కడ చుసిన అదే పరిస్థితి అందుకే టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోషల్ మీడియా ద్వారా బాగా ప్రచారం చేస్తే జిల్లా ఉన్నత అధికారుల ద్వారా ప్రభుత్వానికి చేరుతుంది తద్వారా సమస్య పరిస్కారం అవుద్ది అని ఆశతో జిల్లా పార్టీ పిలుపుతో డిజిటల్ క్యాంపెయిన్ లో భాగస్వాములై ఎక్కడికక్కడ అద్వాన్నంగా ఉన్న రహదారుల ఫొటోలు అప్లోడ్ చేసి పార్టీకి మంచి మైలేజ్ వచ్చే విదంగా చాలా మంది కార్యకర్తలు ప్రత్నం చేస్తున్నారు వారందరికీ జిల్లా పార్టీ పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయుచున్నాను ..ఇంకా చాలా మంది కార్యకర్తలు నాయకులు స్మార్ట్ ఫోన్లు ఉండి కూడా ఈ క్యాంపెయిన్ లో పాల్గొనడం లేదు అటువంటివారు అలసత్వం వీడి బయటకు రండి రోడ్లపైన పడ్డ గుంతల వద్ద ఒక సెల్ఫీ దిగి అన్ని పార్టీ గ్రూపులలో అప్లోడ్ చేయండి ఎవరెవరు యాక్టివ్ గా పనిచేస్తున్నారు వారందరికీ జిల్లా పార్టీ పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయుచున్నాను ..ఇంకా చాలా మంది కార్యకర్తలు నాయకులు స్మార్ట్ ఫోన్లు ఉండి కూడా ఈ క్యాంపెయిన్ లో పాల్గొనడం లేదు అటువంటివారు అలసత్వం వీడి బయటకు రండి రోడ్లపైన పడ్డ గుంతల వద్ద ఒక సెల్ఫీ దిగి అన్ని పార్టీ గ్రూపులలో అప్లోడ్ చేయండి ఎవరెవరు యాక్టివ్ గా పనిచేస్తున్నారు అందరిని జిల్లా వ్యాప్తంగా గమనిస్తున్నాము పనిచేయని వారిని గమనిస్తుంది పార్టీ అని గుర్తుపెట్టుకొ గలరని విజ్ఞప్తి. పనిచేసేవారికి మొదటి ప్రాధాన్యత ఉంటుంది పార్టీ విషయాలలో నిర్లక్ష్యం చేయకండి ప్రభుత్వాన్ని అన్ని రకాలుగా వత్తిడి తీసుకు రావాలి ప్రజల్లో మనకు మంచిపేరు వస్తుంది నిన్నటి నుండి మండల అధ్యక్షుల నాయకత్వంలో గ్రూపుగా వెళ్లి రహదారులపై గ్రూప్ ఫొటోలు దిగి అన్ని సోషల్ మీడియా వేదికలో పోస్ట్ చేయండి. ఈ నెల 27 న అన్ని మండలాల్లో మండల గ్రామ స్థాయిలో ఎక్కడ రహదారులు గుంతలు పడ్డాయో అక్కడే సగం రోడ్డు బ్లాక్ చేసి గులాబీ జెండాతో గంటపాటు నిరసన తెలపండి వాహన దారులకు ఇబ్బందులు కలగ నివ్వొద్దు అందుకే సగం రహాదారి బ్లాక్ చేయమని స్పష్టంగ చెప్పుచున్నాను ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు ఎక్కువగా ఇబ్బందులు ఉన్నగ్రామ నాయకులతో కలిసి కూర్చోండి మండల అధ్యక్షులు అన్ని గ్రామాలను గ్రామ అధ్యక్షులను సమన్వయం చేసుకొని అన్ని చోట్ల కార్యక్రమం జరిగే విదంగా చూసుకో గలరని విజ్ఞప్తి చేసిన రేగా కాంతారావు టిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు .

## టీడీపీ కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**
ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పార్వతీపు రం మండలం,చలంవలస గ్రామానికి చెంది న టీడీపీ నాయకుడు నీలాపు రామక్రిష్ణ ను గురువారం పరామర్శించారు. ఇటీవల రామ క్రిష్ణ సతీమణి ప్రమీల మృతి చెందడంతో సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే విజయ్ చంద్ర, చలంవలస గ్రామానికి వెళ్లి నీలాపు రామక్రిష్ణ కుటుంబాన్ని పరామర్శించారు. ప్రమీల మృతి నివాళు లర్పించి ఆ కుటుంబా నికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్ధించా రు. నీలాపు రామక్రిష్ణతో మాట్లాడి ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ధైర్యం చెప్పారు.

# కార్మికుల కుటుంబాలు ఆరోగ్యం గా ఉంటేనే బొగ్గు ఉత్పత్తి సాధ్యం అవుతుంది

**- సింగరేణి ఆసుపత్రుల్లో వైద్యం కోసం వచ్చే రోగులకు సరైన సౌకర్యాలు కల్పించాలి.**

**- ఏడు నెలలుగా నిలిచి పోయిన మెడికల్ బోర్డు ను వెంటనే నిర్వహించాలి.**

**-చీఫ్ మెడికల్ ఆఫీసర్ ను కోరిన గుర్తింపు సంఘం ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : సింగరేణి లో కార్మికులు వారి కుటుంబాలు ఆరోగ్యం గా ఉంటేనే బొగ్గు ఉత్పత్తి సాధ్యం అవుతుందని, నిర్లక్ష్యం గా వ్యవహరిస్తె సంస్థ మనుగడకు ప్రమాదమని, కార్మికులకు, వారి కుటుంబాలకు, రిటైర్డ్ ఉద్యోగులకు సింగరేణి ఏరియా ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ ను కోరారు. గురువారం కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆసుపత్రి ని సందర్శించి అనంతరం సి.ఎం.ఓ తో సింగరేణి లో ఉన్న ఆసుపత్రుల్లో జరుగుతున్న పరిణామాల పై మాట్లాడారు. సింగరేణి ఆసుపత్రుల్లో వైద్యం కోసం వచ్చే రోగులకు సరైన వైద్య సేవలు అందక కార్మికులు, వారి కుటుంబాలు, రిటైర్డ్ ఉద్యోగులు అనేక అవస్థలు పడుతున్నారని, వెంటనే యాజమాన్యం అన్ని రకాల మెడిసిన్స్ తో పాటు వైద్య పరీక్షలు నిర్వహించేందుకు వైద్య పరికరాలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇటీవల గోదావరిఖని, మణుగూరు లో జరిగిన సంఘటన లకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణి ప్రధాన ఆసుపత్రి తో పాటు అన్ని ఏరియా ఆసుపత్రుల్లో స్పెషలిస్ట్ డాక్టర్ లను, గైనకాలజిస్ట్ లను, పిల్లల డాక్టర్ లను, రేడియాలజిస్టలను, టెక్నీషియన్స్ లను అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యంగా రోగ నిర్ధారణ చేసే పరికరాలైన బి.పి మిషన్లు, ఈ.సి.జి, టూడి ఏకో, స్కానింగ్, సి.టి మరియు ఎం.ఆర్.ఐ మిషను లను అందుబాటులో ఉంచాలని, కొన్ని ఏరియా హాస్పిటల్ లో విలువైన వైద్య పరికరాలు ఉన్నా వాటిని నిర్వహించేందుకు సరైన టెక్నిషియన్స్, రేడియాలజిస్టులు లేక లక్షలాది రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసిన విలువైన వైద్య పరికరాలు మూలన



పడి ఉన్నాయని, ముఖ్యంగా గోదావరిఖని లో ఈ పరిస్థితి నెలకొందని ఆయన పేర్కొన్నారు. కార్మికుల ఆరోగ్యం విషయంలో యాజమాన్యం రాజీ పడకుండా అవసరమైతే కార్పొరేట్ హాస్పిటల్స్ కు పంపించి మైరుగైన వైద్యం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా గత కొన్ని నెలలుగా మెడికల్ గత కొన్ని నెలలుగా మెడికలబోర్డు నిర్వహించడం లేదని, చాలా మంది కార్మికులు తీవ్ర అనారోగ్యానికి గురవడం వల్ల వారు విధులు నిర్వహించక అనేక అవస్థలు పడుతున్నారని వెంటనే మెడికల్ బోర్డు ఏర్పాటు చేసి వారికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆసుపత్రుల్లో డాక్టర్ లు దురుసుగా వ్యవహరిస్తే సహించేది లేదని ఆయన పేర్కొన్నారు. ఉత్పత్తి దాహంతో కార్మికుల ఆరోగ్యాన్ని దెబ్బ తీయొద్దని, వారు ఆరోగ్యంగా ఉంటేనే బొగ్గు ఉత్పత్తి సాధ్యం అవుతుందని ఆయన అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్ తో పాటు తదితరులు ఉన్నారు.

# మత్తుతో జీవితాలు చిత్తు కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

సుజాతనగర్ సెంటర్లో " చైతన్యం, డ్రగ్స్ పై యుద్ధం" అనే ప్రోగ్రాంలో భాగంగా కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాలతో అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ పాల్గొన్నారు. చుంచుపల్లి సిఐ వెంకటేశ్వర్లు ,సుజాతనగర్ ఎస్సై రమాదేవి మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఇట్టి ప్రోగ్రాంలో అబ్దుల్ కలాం కాలేజ్,ధన్వంతర కాలేజ్ ,ఫార్మసి కాలేజ్ మరియు సుజాతనగర్ హైస్కూల్ కు చెందిన స్టూడెంట్స్,అదే విధంగా సుజాతనగర్ మండలానికి చెందిన రాజకీయ నాయకులు,మీడియా వారు మరియు ఇతర పబ్లిక్ మొత్తం దాదాపు 700 మంది పాల్గొన్నారు.డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి ఈ నెల 15వ తారీకు నుండి వచ్చే నెల 15వ తారీకు వరకు ప్రతిరోజు చేపట్టే చైతన్య%శీ% ప్రోగ్రాంలో భాగంగా జనాలకు డ్రగ్స్ గురించి అవగాహన కలిగించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని డిఎస్పీ రెహమాన్ అన్నారు.డ్రగ్స్ అమ్మకం,రవాణా,కలిగి ఉండడం,సేవించడం,కొనడం చట్టరీత్యా నేరమని,ఆ౯ విధంగా ఎవరైనా పట్టుబడితే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరూ డ్రగ్స్ కు వ్యతిరేకంగా పోరాడుతామని ప్రతిజ్ఞ చేశారు.

# ప్రభాష్ జన్మదినవేడుకల్లో

## ఎమ్మెల్యే విజయ్ చంద్ర



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

ప్రముఖ సినీ నటుడు ప్రభాష్ జన్మదిన వేడు కలు పార్వతీపురంలో ఘనంగా జరిగాయి. పార్వతీపురం పట్టణంలో ప్రభాష్ అభిమాన సంఘం నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. అభిమానుల సమక్షంలో భారీ కేకు కత్తిరించిన ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అందరికీ ఆప్యాయంగా తినిపించారు. అనంతరం వృద్ధాశ్రయంలో వృద్ధులకు ఆహా రం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రభాస్ అభిమానులు పాల్గొన్నారు..

# మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియా పర్యటన విజయవంతం

## టీడీపి నాయకురాలు గులివిందల లీలావతి

విజయవాడ ఎల్లో సింగం

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ చేపట్టిన ఆస్ట్రేలియా విజయవంతం పై విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ డ్వాక్రా అంగన్వాడీ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి గులివిందల లీలావతి వర్షం వ్యక్తపరిచారు.ఆమె మీడియాతో మాట్లాడుతూ.గత నాలుగు రోజులుగా ఆస్ట్రేలియా దేశంలో రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం వివిధ భాగస్వామ్య ఒప్పందాలను చేసుకుని విజయవంతముగా తన విదేశీ పర్యటన పూర్తి చేసుకుని ఏపీ పారిశ్రామిక పెట్టుబడులు వ్యవసాయ, ఉత్పత్తులు, ఎగుమతులు, నగరాల అభివృద్ధికి భాగస్వామ్యం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చిలు జరిపారని అన్నారు. ఆస్ట్రేలియా నైపుణ్య అభివృద్ధి, ఉద్యోగ శిక్షణ, పారిశ్రామిక అకాడమిక్ సహాయకార్యవస్థతో ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులను ఆకర్షించేందుకు ఈ విదేశాయక యాత్ర ఉపయోగపడిందని ఆమె అన్నారు. ఆంధ్రప్రదేశ్ ను 2.4 రిలీయాన్ డాలర్లు ఎకనామి గా తీర్చిదిద్దే లక్ష్యముగా ఏపీ లో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ నడుస్తుందన్నారు.ఆస్ట్రేలియా నైపుణ్య అభివృద్ధి, ఉద్యోగ శిక్షణ, పారిశ్రామిక అకాడమిక్ సహాయకార్యవస్థతో ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులను ఆకర్షించేందుకు ఈ విదేశాయక యాత్ర ఉపయోగపడిందని ఆమె అన్నారు. ఆంధ్రప్రదేశ్ ను 2.4 రిలీయాన్ డాలర్లు ఎకనామి గా తీర్చిదిద్దే లక్ష్యముగా ఏపీ లో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ నడుస్తుందన్నారు.

సిడ్నీలో నిర్వహించిన సి ఐ ఐ

పార్ట్నర్ షిప్ సమ్మిట్ రోడ్ షోలో పెట్టుబడిదారులను కోరడం జరిగిందన్నారు. ఏపిలో ఆక్వారంగానికి అదుకునేందుకు అమెరికా ఆంక్షలు నుండి తట్టుకొని ఆహ్వానం నిలబెట్టేందుకు ఏపీ సీ ఫుడ్ పరిశ్రమకు ఆస్ట్రేలియా ఉండే విధముగా ఒప్పందాలు చేసుకోవడం జరిగింది అన్నారు,అదే విధముగా గ్రేటర్ సిడ్ని ప్రధాన నగరాల



అభివృద్ధికి పలు ఒప్పందాలు జరిగాయని వివరించారు ఆమె వివరించారు, హక్కుల అభివృద్ధికి సంపూర్ణసహకారం ఆస్ట్రేలియా పర్యటంలోనే సాధ్యమన్నారు ఇలా నాలుగు రోజులు పాటు లోకేష్ పర్యటన భారత్- ఆస్ట్రేలియా వాణిజ్యంలో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్రగా మారనుందని లీలావతి అన్నారు.ఈ కార్యక్రమంలో, తెలుగుదేశం పార్టీ 57వ. డివిజన్ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి శృతి గారు. మాజీ అధ్యక్షురాలు రాణి గారు, డివిజన్ నాయకురాలు B.సరోజని గారు. సాయి గారు, రేణుక గారు. ఉపేంద్ర గారు. తదితరులు పాల్గొన్నారు.

# గంటా సాయిరామక్రిష్ణ ను పరామర్శించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పార్వతీపు రం మండలం,డీకే పట్నం గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ నాయకుడు, మాజీ సర్పం చ్ గంటా సాయి రామక్రిష్ణ ను పరామర్శిం చారు ఇటీవల జరిగిన ప్రమాదంలో సాయి రామక్రిష్ణ కాలుకు తీవ్రగాయమైంది.ఈ స మాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆ గ్రామానికి వెళ్లి సాయిరామక్రిష్ణను పరామర్శించారు. ప్రమాదానికి గల కారణా లు గురించి ఆయన్ను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే విజయ్ చంద్ర, త్వరగా సాయిరా మకృష్ణ కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కా ర్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నా రు....

# పాల్వంచ మండలంలో జరిగిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

### రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం**

పాల్వంచ :పాల్వంచ మండలం పరిధిలోని దళితుల ద్వారాజగన్నాధపురం, కేశవాపురం,బసవతారక కాలనీ లలో మంజూరు అయిన పలు అభివృద్ధి పనులకు కొత్తగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు శంకుస్థాపన చేశారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమాల్లో లిరాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో పలు శాఖల అధికారులు సిపిఐ, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎస్.కె సాబీర్ పాషా, ముత్యాల విశ్వనాథం, కొండం వెంకన్న,పైడిపల్లి మహేష్,వై. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రబీ పంటకు నీరు ఇవ్వాలి

## టీబీపి (ఎస్ ఈ) సూపర్డెంట్ ఇంజనీర్ ను కోరిన రైతు సంఘం నాయకుడు టీ. రామిరెడ్డి



**హొళగుంద ఎల్లో సింగం న్యూస్**

తుంగభద్ర డ్యామ్ నుండి ఆంధ్ర వాట కు వచ్చే ఎల్ ఎల్ సి కాలువ నీరు రబీ పంటలకు సాగు, తాగు నీరు ఇవ్వలని రైతు సంఘం నాయకుడు తప్పేట రామిరెడ్డి గురువారం డిమాండ్ చేశారు. బళ్లారి లోని టీబీపీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం వద్ద రైతులతో కలిసి మాట్లాడుతూ ఇప్పటికే కురుసిన అధిక వర్షాలకు ఖరీఫ్ పంట దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్ట పోయారని అన్నారు. దింతో పాటు రబీ పంటకు తుంగభద్ర బోర్డు అధికారులు ఆంధ్ర వాటకు ఇవ్వాల్సిన నీరు ఇవ్వకపోతే రైతులు తీవ్రంగా నష్ట పోతారని వాపోయారు. అనంతరం తుంగభద్ర బోర్డు ఎస్ ఈ నారాయణ నాయక్ కు దృష్టికి తీసుకోవేళ్లగా నవంబర్ 7 వతేది తుంగభద్ర బోర్డు అధికారుల సమావేశంలో రబీ పంటకు ఆంధ్రకు సాగు, తాగు నీరు అందించే విషయం పై బోర్డు ఉన్నత అధికారులతో చర్చలు జరిపి ఓ నిర్ణయం తీసుకోబోతునట్లు తెలిపారు. అనంతరం ఎస్ ఈ కు ఓ వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక రైతు సంఘం నాయకులు శరణ గౌడ, ఆంధ్ర రైతులు రమేష్ రెడ్డి, కురువ కాళికా ప్రసాద్, క్రి ష్ణయ్య, మిక్కిలి నేని మహేష్, కాకి సీతయ్య, కాకి పక్కీరప్ప, దిడ్డి వెంకటేష్,, దుబ్బ ఎర్రిస్వామి మరియు రైతులు పాల్గొన్నారు.

# ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని నిరుపేదలకు ఇవ్వండి

**-చిట్వేల్ తహసిల్దార్‌ను కలిసి ఆదేశాలిచ్చిన టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు**

**-అర్హులను గుర్తించి ఇళ్ల పట్టాలు మంజూరు చేస్తామని తహసిల్దార్ హామీ**





**చిట్వేలి, అక్టోబర్ 23(ఎల్లో సింగం ప్రతినిధి)**

అన్నమయ్య జిల్లా, రైల్వేకోడూరు నియోజకవర్గం, చిట్వేలి మండలంలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను అర్హులైన నిరుపేదలకు ఇళ్ల పట్టాలుగా మంజూరు చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు గురువారం తహసిల్దార్‌ను కలిసి ఆదేశాలు ఇచ్చారు.కస్తూరి విశ్వనాథ నాయుడు చిట్వేలి మండలంలోని మాలెమాపురం గ్రామపంచాయతీ ఈడిగపల్లి గ్రామస్థులతో కలిసి స్థానిక తహసిల్దార్ గారిని కలిసి ఈ సమస్యను ప్రస్తావించారు. ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని నిరుపేదలైన బీసీ సామాజిక వర్గానికి చెందిన వారికి ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని ఆయన కోరారు.

**–తహసిల్దార్ సానుకూల స్పందన**

దీనిపై తహసిల్దార్ సానుకూలంగా స్పందించారు. "రేపే నేను ఆ గ్రామాన్ని సందర్శిస్తాను. ఎక్కడైతే ఆక్రమణకు గురైందో ఆ ప్రదేశానికి వెళ్లి వెంటనే గుర్తిస్తాను. మీరు చెప్పినట్లుగా ఎవరైతే అర్హులు ఉంటారో వారిని గుర్తించి తప్పకుండా ఇళ్ల పట్టాలు మంజూరు చేస్తాము," అని తహసిల్దార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ కస్తూరి విశ్వనాథ నాయుడు పాటు ప్రముఖ పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వర నాయుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సాంస్కృతిక విభాగ అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ మరియు మండలంలోని ముఖ్య నాయకులు, ఈడిగపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

# తిరుపతి ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడండి మున్సిపల్ కమిషనర్ కు సమస్యను తెలిపిన కోడూరు బాలసుబ్రమణ్యం



**తిరుపతి (ఎల్లో సింగం)**

తిరుపతిలో గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా కొర్లకుంట ప్రాంతంలో పలుచోట్ల రోడ్లపై నీరు చేరడం కాలువలు పొంగి నీరు జనావాసాల్లోకి రావడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలియ చేయడం జరిగింది తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి పెరుమాళ్ మధు సమాచారంతో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం ఆ ప్రాంతాన్ని తెలుగుదేశం నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సమస్యలని మున్సిపల్ కమిషనర్ కి తెలిపి త్వరితగతిన పరిష్కారం చూపుతానని తెలిపారు. కొర్లగుంట ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల పక్కనే ప్రవహిస్తున్న మురిక కాలువపై స్లాబ్ నిర్మించే విధంగా తగు చర్యలు తీసుకుంటామని మౌలిక వసతులు మరియు విద్యార్థులు మధ్యాహ్నము తినేందుకు ఇబ్బంది కలగకుండా అన్ని విధాల పరిష్కారం చూపుతామని తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా స్థానిక ప్రజలు కోరూరు బాలసుబ్రమణ్యం పలు సమస్యలు విన్నవించుకున్నారు ప్రతి సమస్యని సంబంధిత అధికారుల చేత వెంటనే పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బుల్లెట్ రమణ, రాష్ట్ర నాయకులు కృష్ణ యాదవ్, ఐదవ వార్డు సెక్రటరీ మధు విజయలక్ష్మి, విశ్వనాధ్, రాజారాం, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.













సెంట్రల్ నియోజకవర్గం లోని 59వ డివిజన్ సింగ్ నగర్ ఫ్లైఓవర్ సమీపంలో ఉన్న మా AK వైన్స్ మద్యం దుకాణంలో ఎక్సైజ్ శాఖ అధికారులతో కలిసి ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వర రావు గారు ఆకస్మాత్తుగా తనిఖీ చేయడం జరిగింది. కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు మద్యం దుకాణ వ్యాపారస్తులు క్యూఆర్ కోడ్ తో మద్యం అమ్ముతున్నారో లేదో అని తెలుసుకోవడానికి ఈరోజు సెంట్రల్ నియోజకవర్గం లోని మద్యం దుకాణాలను పరిశీలించారు. ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ లోని క్యూఆర్ కోడ్ వ్యవస్థ ద్వారా మద్యం బాటిళ్ల మూలాన్ని మరియు ప్రామాణికతను సులభంగా గుర్తించవచ్చు, ఇది నకిలీ మరియు కల్తీ మద్యం విక్రయాలను నిరోధించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

# పాచిపెంట సరయూ వలస ప్రభుత్వ గిరిజన సంక్షేమం ఆశ్రమ పాఠశాల అభివృద్ధి పనులు శంకుస్థాపన

## గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి



**పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పాచిపెంట మండలంలోని సరయూ వలస ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమం మొత్తం ?4.76 లక్షల వ్యయంతో చేపట్టిన మౌలిక వసతుల అభివృద్ధి పనులకు మంత్రి గుమ్మడి సంధ్యారాణి శంకుస్థాపన చేశారు. విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించడం, పాఠశాల వాతావరణాన్ని మరింత అభ్యాసానికి అనుకూలంగా తీర్చిదిద్దడం లక్ష్యంగా ఈ పనులు చేపట్టినట్లు మంత్రి గుమ్మడి సంధ్యారాణి తెలిపారు.

# వెంగళరాయ సాగర్ నీరు విడుదల....

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**

పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండలం శంబర సమీపాన గల వెంగళరాయ సాగర్ ప్రాజెక్ట్ నుంచి 300 క్యూసెక్కుల నీటిని సువర్ణముఖి నదిలోకి గురువారం రాత్రి తొమ్మిది గంటల ప్రాంతంలో అధికారులు విడిచిపెట్టారు. అల్పపీడనం కారణంగా సువర్ణముఖి నదీ పరివాహక ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వెంగళరాయసాగర్ జలాశయంలోకి సామర్థ్యానికి మించి వరదనీరు చేరుతుంది. దీంతో మిగులు జలాలను నదిలోకి విడిచిపెడుతున్నామని నీటిపారుదల శాఖ ఏఈ రాజశేఖర్ గురువారం రాత్రి తెలిపారు.

# ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి

**-గిద్దలూరు ఆర్టీసీ డిపోలో నిర్వహించిన ఉత్తమ ఉద్యోగుల అభినందన సభలో పాల్గోన్న ఆర్టీసీ డీ.ఎం ద్వారకా తిరుమలరావు, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల**

**-గిద్దలూరు ఆర్టీసీ డిపోను మరింత అభివృద్ధి చేయాలని కోరిన ఎమ్మెల్యే ముత్తుముల**

**-తక్షణమే ఆర్టీసీ అభివృద్ధికి రూ. 2 కోట్లు మంజూరు చేసిన ఆర్టీసీ ఎం.డీ ద్వారకా**





ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ఆర్టిసి ఎండి శ్రీ సి.హెచ్ ద్వారకా తిరుమలరావు గారు పేర్కొన్నారు. గిద్దలూరు ఆర్టీసీ డిపోలో నిర్వహించిన ఉత్తమ ఉద్యోగుల అభినందన సభలో రాష్ట్ర ఆర్టీసీ ఎం.డీ శ్రీ ద్వారకా తిరుమలరావు మరియు గిద్దలూరు శాసనసభ్యులు శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి గార్లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.. మొదటగా ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణాన్ని పరిశీలించి, డిపో ప్రాంగణంలో పూలమొక్కలను నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. గత వైసీపీ పాలకులు కేవలం తమ స్వార్థం కోసం ఆర్టీసీ విలీనం పేరుతో ఆర్టీసీ కార్మికులను నయవంచన చేశారని కార్మికుల ఖాతాల్లోని పిఎఫ్ నగదును సైతం కాచేశారన్నారు. రాష్ట్ర సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, యువనాయకుడు నారా లోకేష్ గార్లు నిత్యం కార్మికుల సంక్షేమం కోసమే శ్రమిస్తున్నారనన్నారు. గిద్దలూరు ఆర్టీసీ డిపోను గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే అభివృద్ధి చేశానని, ప్రస్తుతం గిద్దలూరు ఆర్టీసీ డిపోను మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని, ప్రయాణికులకు విశ్రాంతి, గదులు మరియు మరుగుదొడ్లు, ఆర్టీసీ కార్మికులకు విశ్రాంతి గదులు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని ఎండీ గారిని కోరగా తక్షణమే స్పందించిన ఎండీ ద్వారకా తిరుమల రావు గారు గిద్దలూరు ఆర్టీసీ డిపో అభివృద్ధికి రూ. 2 కోట్లు మంజూరు చేశారు. ఈ సందర్బంగా ఆర్టీసీ కార్మికులు గిద్దలూరు ప్రజల తరుపున ఎమ్మెల్యే ధన్యవాదములు తెలిపారు. అనంతరం ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమల రావు గారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా స్త్రీ శక్తి పథకం సజావుగా సాగుతుందని, స్త్రీ శక్తి పథకం విజయంలో ఆర్టీసీ కార్మికులదే ప్రధాన పాత్ర అని అన్నారు.. రాష్ట్ర వ్యాప్తంగా 8 వేల మందికి పదోన్నతులు లభిస్తున్నాయని, అందులో మన జోన్ లో 1964 మందికి పదోన్నతులు లభిస్తున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పెండింగ్ లో ఉన్న డీఎ లను విడుదల చేశామన్నారు.. గిద్దలూరు ఆర్టీసీ ముందుకు నడవటంలో డ్రైవర్, కండక్టర్లతో పాటు డిపోలోని గ్యారేజ్ కార్మికులు చాలా ప్రతిభ కలిగిన వారని, బస్సులు ఎటువంటి సమస్యలు లేకుండా సజావుగా నడవాలంటే గ్యారేజ్ కార్మికుల కృషే అని అన్నారు. కార్మికుల సంక్షేమం, ఆరోగ్య భద్రత, మౌళిక వసతుల కల్పన దిశగా కృషి చేస్తామన్నారు. ఈ సందర్బంగా ఆర్టీసీ డిపోలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన ఉద్యోగులకు ప్రశంశా పత్రాలను అందచేశారు. ఆర్టీసీ గ్యారేజ్ కార్మికులకు రైన్ కోట్లను అందచేశారు.. ఈ కార్యక్రమలో నెల్లూరు జోన్ ఆర్టీసీ కార్పొరేషన్ చైర్మన్ సురేష్ రెడ్డి, నెల్లూరు జోన్ ఈడీ రాజేంద్ర ప్రసాద్, ఆర్టీసీ ఈడీఓ అప్పలరాజు, ఈడీఈ చెంగల్ రెడ్డి, జనసేన ఇన్చార్జ్ బెల్లంకొండ సాయిబాబు, ఆర్టీసీ ఇన్చార్జ్ డీఎం మౌనిక, గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, సొసైటీ బ్యాంక్ చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, మరియు మరియు ఆర్టీసీ సిబ్బంది, కార్మికులు పాల్గోన్నారు.

# సుబ్రహ్మణ్యస్వామి ఆలయనిర్మాణానికి భూమి పూజ



కుప్పం అక్టోబర్ 23(ఎల్లో సింగం)

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాలతో కుప్పం నియోజకవర్గంలోని రామకుప్పం మండలంలో వెలసిన వల్లీ దేవ సమేత సుబ్రహ్మణ్యస్వామి దేవాలయా నిర్మాణానికి గురువారం భూమి పూజను ఎమ్మెల్సీ కంచర శ్రీకాంత్ ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం చేపట్టారు. ప్రభుత్వం ద్వారా ఆలయ నిర్మాణానికి రూ. 3.4 కోట్లతో నిర్మించనున్నారు. ఆలయ పునర్నిర్మాణానికి భూమి వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ వేలాదిమంది భక్తుల సమక్షంలో నిర్వహించారు. ఆలయ పునర్నిర్ విడుదఆలయ సమీపంలో వివిధ రకాల మండపాలు మరియు ఆలయ నూతన నిర్మాణం చేపట్టనున్నట్లు వారు పేర్కొన్నారు .ఈ సందర్భంగా కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం ఇన్చార్జ్ ఏపీఎస్ఆర్టీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిఎస్ మునిరత్నం మాట్లాడుతూ రామకుప్పం సుబ్రమణ్య స్వామి దేవాలయం పురాతన కాలం నుండి తన మహిమతో భక్తులు కోరిన కోర్కెలు తీర్చిన దేవుడిగాభక్తులు విశ్వాసంతో ఉన్నారని ఇక్కడ సత్య ప్రమానాలకు నిలయమై అనేకమంది భక్తులు తమ మొక్కుకున్న కోర్కెలు ఫలించడంతో ప్రత్యేక భాద్రపద మాసంలో నిర్వహించే సోమవారోత్సవాల్లో పాల్గొంటూ స్వామివారి పట్ల తమ భక్తీ చాటుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ టీటీడీ బోర్డు మెంబర్ గోని వారి శ్రీనివాసులు, టీటీడీ పాలకమండలి సభ్యులు వైద్యం శాంతరామ్, నియోజకవర్గ సమన్వయ కమిటీ కన్వీనర్ చంద్రశేఖర్, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ మునుస్వామి, నియోజకవర్గ సమన్వయ కమిటీ కన్వీనర్ చంద్రశేఖర్, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ మునుస్వామి, కాణిపాకం ఆలయ కమిటీ సభ్యుడు నరేష్, స్థానిక ఎస్సై వెంకట్ మోహన్ ముఖ్య నేతలు ఆంజనేయ రెడ్డి, అనంద రెడ్డి,దేవాలయ ధర్మకర్తలు సీతాపతి,చిన్నికృష్ణ, చలపతి, రామమూర్తి, పత్ర నారాయణ సత్యేంద్ర శేఖర్, పార్టీ అధ్యక్ష కార్యదర్శులు వెంకటరమణ, నరసింహులు, ఎంపీపీ సులోచన గుర్రప్ప , విశ్వనాథ్, మహమ్మద్ రఫీ, జయశంకర్, మనోహర్, నందా రెడ్డి, గజేంద్ర,పత్రా సతీష్, జనసేన హరీష్, కామరాజు నాయక్ కృష్ణ నాయక్, దయ, పద్మనాభ రెడ్డి, అల్లి శ్రీను, అవినాష్ రెడ్డి, సుబ్రీ, పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు భక్తులు పాల్గొన్నారు.

# గోపాల్ తల్లి జ్ఞానమ్మ కు పూలమాల వేసిన చంద్రగిరి ఎమ్మెల్యే

**-తిరుపతి రూరల్ మండలం అవిలాల పంచాయతీకి చెందిన అవిలాల ఉపసర్పంచ్ గోపాల్ తల్లి జ్ఞానమ్మ మృతి.**

**-జ్ఞానమ్మ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే పులివర్తి నాని .**

**-ఉపసర్పంచ్ గోపాల్ కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపిన ఎమ్మెల్యే పులివర్తి నాని.**

తిరుపతి రూరల్, (ఎల్లో సింగం)

తిరుపతి రూరల్ మండలం అవిలాల పంచాయతీ అవిలాలకు చెందిన టీడీపీ నాయకుడు ఉపసర్పంచ్ గోపాల్ తల్లి జ్ఞానమ్మ మృతి చెందిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని స్థానిక నాయకులతో కలసి జ్ఞానమ్మ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు





# తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిన గల్ఫ్ ముదిరాజ్ అసోసియేషన్ అధ్యక్షుడు కోడి నారాయణ



తుడా (ఎల్లో సింగం)

తెలుగు కళాసమితి కువైట్ ఆధ్వర్యంలో జరుగుతున్న మెగా ఈవెంట్ కోసం కువైట్ చేరుకున్న తుడా చైర్మన్ తితిదే ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డి గల్ఫ్ ముదిరాజ్ అసోసియేషన్ అధ్యక్షుడు కోడి నారాయణ కలిసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారికి గల్ఫ్ ముదిరాజ్ అసోసియేషన్ అధ్యక్షుడు,సభ్యులు కువైట్ లో గల్ఫ్ దేశాలలో నివసిస్తున్న తెలుగువారి సంక్షేమ కార్యక్రమాలకు గురించి వివరించారు.

# మౌలిక సదుపాయాలకు రూ 50లక్షలు సమకూరుస్తా

**-ఎన్టీఆర్ మానస పుత్రిక పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం**
**-ఆనాడు స్వయంగా ఎన్టీఆర్ స్వహస్తాలతో స్కెచ్ గీసి భూములు కేటాయించారు**
**-గత ప్రభుత్వంలో పూర్తి నిర్లక్ష్యంతో వ్యవహరించారు**
**-ఇక్కడి భూములను వేరే వాటికి కేటాయించారు**
**-ముందుగా విశ్వవిద్యాలయ భూముల సరిహద్దులు తేల్చాలి**
**-ఆక్రమణల తొలగింపునకు చర్యలు చేపడతాం**
**-విసి మునిరత్నం నాయుడు పదవీ స్వీకారంలో ఎమ్మెల్యే గోరంట్ల**






రాజమహేంద్రవరం, ఎల్లో సింగం

స్వర్గీయ నందమూరి తారకరామారావు మానస పుత్రిక పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీకి పూర్వ వైభవం తీసుకు రావాల్సి ఉందని రాజమహేంద్రవరం గ్రామీణ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. ఆనాడు ఎన్టీఆర్ స్వయంగా ఇక్కడకి వచ్చి, ఇక్కడి భూములు పరిశీలించి స్కెచ్ గీసి మరీ విశ్వవిద్యాలయానికి భూములు కేటాయించారని ఆయన గుర్తుచేసుకున్నారు. రాష్ట్ర విభజన తర్వాత పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయ మొదటి ఉపాధ్యకునిగా నియమితులైన ఆచార్య డి. మునిరత్నం నాయుడు గురువారం బొమ్మూరు సాహిత్య పీఠంలో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ మొత్తం 199ఎకరాల భూమిలో 45ఎకరాలను విశ్వవిద్యాలయానికి ఇచ్చారని అన్నారు. గతంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇక్కడికి రావాల్సింది విశాఖకు వెళ్లిపోవడంతో తెలుగు విశ్వవిద్యాలయం ఇక్కడ పెట్టి ప్రధాన కేంద్రం కూడా ఇక్కడే ఉంచాలని భావించినప్పటికీ హైదరాబాద్ లో ప్రధాన కేంద్రం పెట్టి , దీని సాహిత్య పీఠంగా ఉంచారని ఆయన వివరించారు. ఈ విశ్వవిద్యాలయాన్ని అనుకుని తెలుగు బాల మహిళా కేంద్రం, మహిళా పాలిటెక్నీక్, ఈ విశ్వవిద్యాలయాన్ని అనుకుని తెలుగు బాల మహిళా కేంద్రం, మహిళా పాలిటెక్నీక్, నిర్మిత కేంద్రం, వంటివన్నీ ఇక్కడే ఉన్నాయని అందుకే ఇదొక విజ్ఞాన కేంద్రమని, పచ్చని చెట్ల మధ్య వనంలో విద్యాకేంద్రంగా ఉందని గోరంట్ల పేర్కొన్నారు.

రాష్ట్ర విభజన తర్వాత 9,10షెడ్యూలు ప్రకారం ఆస్తుల పంపకాలు జరగక పోవడం, ప్రధాన కేంద్రం హైదరాబాద్ లో ఉండడంతో పాటు గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా తెలుగు విశ్వవిద్యాలయం అభివృద్ధికి నోచుకోలేదని, పైగా ఇక్కడి భూములు వేరేవాటికి కేటాయించాలని చూసారని, కొన్ని భూములు అన్యాక్రాంతం అయ్యాయని ఎమ్మెల్యే గోరంట్ల విచారం వ్యక్తంచేసారు. ఒక కలెక్టర్ అయితే మధ్యలో స్మశానం పెట్టేశారని ఆయన వాపోయారు. అందుకే ముందుగా సరిహద్దులు తేల్చాలని ఆయన సూచించారు. ఆక్రమణలను తొలగింపునకు ప్రభుత్వం చేపడుతుందని ఆయన చెప్పారు. అలాగే మౌలిక సదుపాయాల కోసం రూ 50లక్షలు సమకూరుస్తామని ఎమ్మెల్యే గోరంట్ల ప్రకటించారు. సరిహద్దులు తేల్చి, చుట్టూ ప్రహరీ నిర్మించాల్సి ఉందన్నారు. అన్ని దేశాల్లో మాతృ భాషలో విద్యాబోధన చేస్తున్నారని, మాతృ భాషలోనే మాట్లాడుతున్నారని ఆయన సోదాహరణంగా పేర్కొన్నారు. మనం కూడా తెలుగును పరిరక్షించుకుని, మాతృ భాషలోనే బోధన జరిగేలా చూసుకోవాలన్నారు. మాతృ భాష నేర్చిన తర్వాతే ఏ భాష అయినా నేర్చుకోవాలన్నారు. దేశభాషలందు తెలుగు లెస్స అనే నానుడిని ప్రతి ఒక్కరూ గుర్తుకు తెచ్చుకోవాలన్నారు.

**అందరి సహకారంతో పూర్వ వైభవం తీసుకొస్తా**

-హైదరాబాద్ లో ఉన్న అన్ని శాఖలను రప్పిస్తా
-వచ్చే విద్యాసంవత్సరానికి పూర్తిస్థాయి కోర్సులు
-విదేశాలలోని తెలుగు సంస్థలతో ఒప్పందం విస్తృతం చేస్తాం
-నూతన ఉపాధ్యక్షుడు మునిరత్నం నాయుడు వెల్లడి

తెలుగు విశ్వవిద్యాలయానికి పూర్వ వైభవం తీసుకు రావడానికి కృషి చేస్తానని, వచ్చే విద్యాసంవత్సరానికి అన్ని కోర్సులు వచ్చేలా చూస్తానని ఆచార్య ముని రత్నం నాయుడువెల్లడించారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు తెలుగుకి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని, తమిళ విశ్వవిద్యాలయం చూసి, మనకు కూడా ఒక విశ్వ విద్యాలయం ఉండాలని భావించి, తెలుగు విశ్వవిద్యాలయం నెలకొల్పారని ఆయన గుర్తుచేసారు. హైదరాబాద్ లో ప్రధాన కేంద్రం పెట్టి, శ్రీశైలంలో చరిత్ర తదితర అంశాలతో పీఠం, రాజమండ్రిలో సాహిత్య పీఠం పెట్టారని, ఆతర్వాత వరంగల్ లో గిరిజన అంశంతో పీఠం పెట్టారని, 1989లోనే సిద్ధేంద్ర కళా క్షేత్రాన్ని తెలుగు విశ్వవిద్యాలయంలో విలీనం చేసారని ఆయన వివరించారు. ఆచార్య తూమాటి దొణప్ప మొదటి ఉపాధ్యక్షునిగా వ్యవహరించారని, ఇప్పుడు ఆయన శతజయంతిని కూడా ఘనంగా నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నామని ఆయన తెలిపారు. రాష్ట్ర విభజన తర్వాత హైదరాబాద్ లో ప్రధాన కేంద్రం ఉండిపోవడం వలన ఆస్తుల పంపకం చేయకపోవడంతో తెలుగు విశ్వవిద్యాలయం ఇబ్బందులు ఎదుర్కొందని ఆయన ప్రస్తావిస్తూ, అయితే ఇప్పుడు నిధుల కొరతను అధిగమించి, విశ్వవిద్యాలయానికి పూర్వ వైభవం తీసుకొస్తామని చెప్పారు. సాహిత్యపీఠంలో ప్రస్తుతం ఉన్న కోర్సులతో పాటు హైదరాబాద్ లో గల అన్ని శాఖలను కూడా ఇక్కడికి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తానని, వచ్చే విద్యా సంవత్సరంలో జోతిష్యం , చిత్రలేఖనం, పాత్రికేయం, ఇలా అన్ని కోర్సులు ఉండేలా చూస్తానని ఆచార్య మునిరత్నం నాయుడు చెప్పారు. దేశంలో వివిధ రాష్ట్రాల్లో తెలుగు సంస్థలతో తెలుగు విశ్వ విద్యాలయం అనుబంధం కల్గి ఉందని, అలాగే విదేశాల్లో గల తెలుగు సంస్థలతో ఒప్పందం కుదుర్చుకుందని ఆయన వివరించారు. ఈ ఒప్పందాలను మరింత విస్తృతం చేస్తామన్నారు. అమెరికాలో సిలికానాంధ్ర చొరవతో ఏటా 10వేలమంది తెలుగు చదువుతున్నారని, ఇప్పటికి ఒక లక్ష 20వేలమంది చదువుకున్నారని అలాగే మలేషియా , సింగపూర్ లలో కూడా తెలుగు బోధన నడుస్తోందని ఆచార్య మునిరత్నం నాయుడు వివరించారు. సంగీత , నృత్య పాఠశాలలు , అన్నీ తెలుగు విశ్వవిద్యాలయ పరిధిలోకి వస్తాయని, విశ్వవిద్యాలయమే పరీక్షలు నిర్వహిస్తుందని ఆచార్య మునిరత్నం నాయుడు చెప్పారు. ఫ్రాన్స్ కు చెందిన తెలుగు చరిత్రకారుడు డేనియల్ నాదర్స్, కళా రత్న బిక్కి కృష్ణ, నాట్యాచార్య డా. సప్పా దుర్గాప్రసాద్, విజయ శంకర సంగీత నృత్య పాఠశాల ప్రిన్సిపల్ పసుమర్తి శ్రీనివాస శర్మ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా పలువురు ఆచార్య మునిరత్నం నాయుడుని సన్మానించి, అభినందనలు తెలిపారు.

# తాడేపల్లి ప్యాలెస్‌లోనే కల్తీ మద్యం ఫార్ములా రూపకల్పన

## జగన్ అవినీతి, అక్రమాల గుట్టు రట్టయిందంటూ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తీవ్ర విమర్శలు





వెంకటగిరి పట్టణం, ఎల్లో సింగం

తాడేపల్లి ప్యాలెస్ నుంచే కల్తీ మద్యం కుట్రలు పుట్టుకొస్తున్నాయని టీడీపీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ సంచలన ఆరోపణలు చేశారు. గురువారం నాడు %మీరా% కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తీవ్రమైన విమర్శలు గుప్పించారు. జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని లిక్కర్ మాఫియా రాజ్యంగా మార్చారని, 3,500 కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. ఈ లిక్కర్ దోపిడీ నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే జగన్ కుట్రల పన్నాగాలు పన్నుతున్నారని మండిపడ్డారు. చిత్తూరు జిల్లా ములకలచెరువు, హీబ్రహీంపట్నం ఘటనల వెనుక కూడా తాడేపల్లి ప్యాలెస్ కుట్రలే ఉన్నాయని రామకృష్ణ తీవ్ర విమర్శలు చేశారు. కూటమి ప్రభుత్వాన్ని దెబ్బతీయాలనే దురుద్దేశ్యంతోనే ఈ కల్తీ మద్యం ఫార్ములా తాడేపల్లి ఫ్యాక్టరీలో తయారైందని ఎద్దేవా చేశారు. సెప్టెంబర్‌లో ఆఫ్రికా వెళ్లేందుకు టికెట్ బుక్ చేసుకున్న జనార్దన్‌రావు, 23వ తేదీన జోగి రమేష్ ను ఇంటికి పిలిపించుకుని ప్రణాళికలు రచించారని తెలిపారు. ఈ ఇద్దరూ సన్నిహిత మిత్రులని, వీళ్లిద్దరూ కలసి కల్తీ మద్యం వ్యవహారానికి రూపురేఖలు సిద్ధం చేశారని దుయ్యబట్టారు. గత వైసీపీ ప్రభుత్వంలో మద్యం కంపెనీలన్నీ జగన్ గుప్పెట్లోకి వెళ్లిపోయాయని, 'జే బ్రాండ్స్' అనే పేరుతోనే మద్యం విక్రయాలు జరిగాయని ఆరోపించారు. దీని ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా 30 వేల మంది అమాయకులు చనిపోయారని, మరో 30 లక్షల మంది కల్తీ మద్యం వల్ల అనారోగ్యానికిగురయ్యారని మండిపడ్డారు. ఇంతటి ప్రజా నష్టానికి కారణమైన జగన్ రెడ్డిని ఏ చేసిన పాపం లేదని ఎమ్మెల్యే రామకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల డబ్బులు దోచుకుని, ఆరోగ్యాన్ని పాడు చేసిన వ్యక్తి ఇప్పుడు నీతిమాలిన ఆరోపణలు చేయడం దౌర్భాగ్యమని వ్యాఖ్యానించారు. "జగన్ రెడ్డి అవినీతి, కల్తీ మద్యం రాజ్యం సృష్టించాడు. ఇప్పుడు తాడేపల్లి ప్యాలెస్‌లోనే ఫార్ములాలు తయారు చేసి కూటమిపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాడు" అని విర్శంచారు. తనకు భూ ఆక్రమణలతో సంబంధం ఉందని వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు.

# 13 నుంచి జరగబోయే రాష్ట్రస్థాయి చెస్ పోటీలను విజయవంతం చేయాలి

**-అన్ని క్రీడాంశాల్లో మన క్రీడాకారులే ఉండాలి**
**-క్రీడాకారులకు నాణ్యమైన సౌకర్యాలు కల్పించాలి**
**-జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి**





పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి: జిల్లాలో వచ్చే నెల 13 నుంచి 15వ తేదీ వరకు జరగనున్న రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు బాగుండాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి స్పష్టం చేశారు. గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రాష్ట్రస్థాయి చెస్ పోటీలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో 800 మీటర్ల అథ్లెటిక్స్ లోనూ, ఇండో నేపాల్ 800 మీటర్ల అథ్లెటిక్స్ లలో ప్రథమ బహుమతి పొందిన క్రీడాకారులను కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలకు అన్ని విధాలా సహకరిస్తామని, క్రీడాకారులకు అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. క్రీడలు క్రమశిక్షణకు మారుపేరని, ప్రతి రోజూ శ్రద్ధ, మనసు పెట్టి ఆడితే తప్పక విజయం సాధిస్తారని ఉద్బోధించారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో జరిగే అన్ని క్రీడాంశాల్లో మన జిల్లావాసులే విజేతలుగా ఉండాలని, అందుకు అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. పీఈటీలు, పీడీలు కూడా ప్రతి రోజూ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి శిక్షణ ఇస్తే పతకాలు సాధిస్తారని అన్నారు. రాష్ట్ర స్థాయిలో చెస్ పోటీలు జరగబోతున్నాయని, 486 మంది ఆటగాళ్లు ఇందులో పాల్గొంటున్నట్లు చెప్పారు. పోటీలకు హాజరయ్యే రాష్ట్రస్థాయి ఆటగాళ్లను అత్యంత గౌరవంగా చూసుకోవాలని, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అత్యుత్తమ ప్రమాణాలతో సౌకర్యాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఆటగాళ్ళకు వడ్డించే ఆహారం తప్పనిసరిగా శుభ్రంగా, వేడిగా, నాణ్యంగా ఉండాలని, దీని నిర్వహణ కోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలన్నారు. మెనూలో కచ్చితంగా రోజుకు మూడు గుడ్లు ఉండేలా చూడాలని, అల్పాహారంలో ప్రోటీన్ అందించాలని సూచించారు. అలాగే ఉదయం, సాయంత్రం స్నాక్స్ తప్పనిసరిగా అందించాలని అన్నారు. రాష్ట్రస్థాయికి వచ్చిన ఆటగాళ్లను నేల మీద పడుకోబెట్టకూడదని,.అవసరమైతే అద్దెకు తీసుకుని అయినా సరే, వారికి శుభ్రమైన పరుపులు (బెడ్స్) మరియు దుప్పట్లు (%దీవఎఎఅఅస్త్ర%) ఏర్పాటు చేయాలన్నారు. టాయిలెట్లు, పరిసరాలు ఎల్లప్పుడూ అత్యంత శుభ్రంగా ఉండాలని, ఇందుకు శుభ్రపరిచే సిబ్బందిని నియమించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి అధికారులందరూ కేవలం తాత్కాలిక ఉత్సాహం కాకుండా, నిరంతర కృషి, పూర్తిస్థాయి క్రమశిక్షణతో పనిచేయాలని, గౌరవం కష్టపడేవారికే దక్కుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆటగాళ్లకు ఇబ్బందులు కలగకుండా, క్రీడల షెడ్యూల్‌కు భంగం కలగకుండా ప్రతి అంశంలోనూ సరైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలని, దీనికి సంబంధించిన పూర్తి ప్లాన్‌తో తన ముందుకు రావాలని అధికారులను ఆదేశించారు. వాటర్ బోర్లు, ట్యాంకులు శుభ్రంగా ఉన్నాయో లేదో తెలుసుకోవడం, తాత్కాలికంగా అదనపు వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయించాలని అన్నారు. దోమలను అరికట్టడానికి మున్సిపాలిటీకి లేఖ రాసి, చుట్టూ మందు కొట్టించాలని సూచించారు. షామ్యానా వేయించి, దాని కింద డెస్క్‌లు మరియు కుర్చీలు వేసి, ఆటగాళ్లను కూర్చోబెట్టాలని సూచించారు. చెస్ బోర్డులు, క్లాక్‌లు సరిపడా సిద్ధం చేయాలన్నారు. టోర్నమెంట్‌లో తదుపరి రౌండ్ మ్యాచ్ సమయాన్ని, టేబుల్‌ను ముందుగానే నిర్ణయించి, ఖచ్చితంగా అమలు చేయాలని చెప్పారు. అన్ని పనులు ప్రారంభించడానికి ముందు ఒక సమావేశం ఏర్పాటు చేసి, అన్ని విషయాలను సమీక్షించుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో సంబందిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ను మర్యాద పూర్వకంగా కలిసిన మాజీ సైనికులు

## మాజీ సైనికుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ

## ఎమ్మెల్యే బేబినాయన



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:- బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన ను వీర బొబ్బిలి మాజీ సైనిక సంక్షేమ సంఘ సభ్యు లు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఆ సంఘ గౌరవాధ్యక్షులు మరడ అప్పారా వు ఆధ్వర్యంలో బొబ్బిలి కోటలో ఈసమా వేశం జరిగింది. ఈ సందర్భంగా మాజీ సైని కులు ఎమ్మెల్యే బేబినాయన ను దుశ్శాలు వతో సత్కరించి, పూల బొకే అందజేశారు. అనంతరం వారు తమ సమస్యలను వివరించి వినతిపత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. దేశ రక్షణ కోసం ఎన్నో సంవత్సరాలు అహర్నిశలు కష్టపడి సేవలు అందించిన తమకు ప్రభుత్వం నుండి నివాస స్థలాలు మంజూరు చేయాలని, అలాగే మాజీ సైనికుల కోసం ప్రత్యేకంగా "విశ్రాంతి భవనం (సంక్షేమ కార్యాలయం )" నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరా రు.ఎమ్మెల్యే బేబినాయన మాజీ సైని కుల అభ్యర్థనలను శ్రద్ధగా విని, వీరి సమస్యల ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. దేశ రక్షణ కోసం తమ జీవితాన్ని అర్పించిన సైనికులు, మాజీ సైనికులు సమాజానికి గౌరవప్రదమైన స్థానంలో ఉం డాలని ఆయన పేర్కొన్నారు. బొబ్బిలిలో మాజీ సైనికుల సంక్షేమం కోసం ప్రత్యేక చ ర్యలు తీసుకునేందుకు కృషి చేస్తానని తెలి పారు.ఎమ్మెల్యే బేబినాయన ను కలిసిన అ నంతరం బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయు డు ను కూడా మాజీ సైనికులు ప్రత్యేకంగా కలసి తమ సమస్యలు వివరించారు.ఈ కార్యక్రమంలో మాజీ సైనిక సంక్షేమ సంఘ సభ్యులు, ఎం అప్పారావు, రెడ్డి అప్పలనా యుడు,బొమ్మినేని తిరుపతి రావు, తెంటు సత్యరావు, డేనియల్ పుల్లయ్య, ఆర్ వి నాయుడు, సబ్బన సతీష్ కుమార్ ఆర్ సి రావు, కె జగన్నాథం, టీవీఎస్ ఎస్ మూర్తి, సింహాచలం, నల్ల అప్పా రావు, సిహెచ్ రామా రావు పి సింహాచలం, తిరుమల రావు,గొట్టపు ప్రసాద్ రావు, గంట అప్పా రావు, పూడి సింహాచం,సైనిక కుటుంబాలు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అభి మానం గల యువత పెద్ద ఎత్తున పాల్గొన్నా రు....

# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు...



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:- విజయనగరం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామో దర్ ఆదేశాల మేరకు పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా గురు వారం బొబ్బిలి పట్టణంలోని వాసు జూని యర్ కాలేజ్, తాండ్రపాపారాయ జూనియర్ కాలేజ్ మరియు గవర్నమెంట్ పాలిటెక్నికల్ కలాశాలలో లైంగిక వేధింపుల నుండి మహి ళలను మరియు పిల్లలను రక్షించడంలో విద్యార్థుల పాత్ర' అన్న అంశంపై వ్యాసరచ న పోటీలను నిర్వహించారు. ఈ పరీక్షలను బొబ్బిలి పట్టణ సీఐ కటకం సతీష్ కుమార్ పర్యవేక్షించారు....

# వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరవ శ్రీధర

**-సేతు నాగేశ్వర కుమార్తె పల్లవి వివాహ రిసెప్షన్‌కు హాజరు**



చిట్వేలి, అక్టోబర్ 23(ఎల్లో సింగం ప్రతినిధి) అన్నమయ్య జిల్లా, చిట్వేలి మండలం, సిద్దారెడ్డిపల్లె గ్రామ వాస్తవ్యులు సేతు నాగేశ్వర, నాగమణి కుమార్తె పల్లవి వివాహ రిసెప్షన్ వేడుక బుధవారం ఘనంగా జరిగింది. తిమ్మయపాళెం గ్రామంలోని వరుని స్వగృహంలో జరిగిన ఈ వేడుకకు పెద్ద ఎత్తున బంధుమిత్రులు, నాయకులు హాజరయ్యారు.ఈ రిసెప్షన్‌కు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ హాజరయ్యారు. వధూవరులు పల్లవి (కుమార్తె: సేతు నాగేశ్వర, నాగమణి) మరియు వేణుగోపాల్ (కుమారుడు: వేణుగోపాల్)లను ఆయన ఆశీర్వదించి, వారికి సుఖసంతోషాలతో కూడిన వైవాహిక జీవితం గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు అరవ శ్రీధర్ తో పాటు స్థానిక కూటమి మదాసు నరసింహ (తెలుగుదేశం, జనసేన, బీజేపీ) నేతలు కూడా పాల్గొన్నారు.

# బాలలకు వరం .. (డిఈఐసి) జిల్లా సత్వర చికిత్సా కేంద్రం

**ఆర్.బిఎస్.కె పిఓ డాక్టర్ జగన్ మోహన్**



పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి: బాలలకు ఆరోగ్యకరమైన భవిష్యత్ అందజేయడమే లక్ష్యంగా కృషి చేయాలని జిల్లా ఆర్.బిఎస్.కె అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు డిఈఐసి వైద్యులు,సిబ్బందికి సూచించారు. జిల్లా కేంద్రంలో గల బాలల సత్వర చికిత్సా కేంద్రాన్ని(డిఈఐసి) గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి ప్రతీ రోజూ ఎంత మంది బాలలకు వైద్య సేవలు అందిస్తున్నారు,గుర్తించిన వైకల్యాలు,ఎదుగుదల లోపాలు చికిత్సా,థెరపీ, ఉపకరణాల ద్వారా ఏమేరకు మెరుగు పడుతున్నాయి,అలాగే బాలల్లో పుట్టుకతో వ్యాదులు గుర్తించిన వారెవరైనా చికిత్స పొందుతున్నారా వివరాలపై ఆరా తీసి నివేదికలు పరిశీలించారు. ఏప్రిల్ నుండి ఇప్పటివరకు 26 మందికి శస్త్ర చికిత్సల ద్వారా లోపాన్ని సరిచేయడం,700 మందికి వివిధ థెరపీ ల ద్వారా 4డి సమస్యలు తీవ్రత చెందకుండా నివారించడం జరిగిందన్నారు. కేంద్రంలో డాక్టర్ జగన్ మోహన్ మాట్లాడుతూ అనువంశికంగా లేదా ఎదుగుదల క్రమంలో వివిధ కారణాలచే పిల్లల్లో శారీరక,మానసిక వైకల్యాలు,లోపాలు,వ్యాదులు సంభవించవచ్చని ముఖ్యంగా పుట్టుకతో లోపాలైన డౌన్స్ సింద్రోమ్,గ్రహణ మొర్రి,వంకర పాదాలు,వినికిడి లోపం,గుండె జబ్బులు,రేటినోపతి అలాగే ఎదుగుదల లోపాలైన మాటలు నేర్చుకోవడంలో ఆలస్యం, ఆటిజం,దృష్టి సమస్యలు,జ్ఞాన పరంగా వృద్ధి ఆలస్యం మొదలగు సమస్యలను క్షేత్ర స్థాయిలో వైద్యులు,సిబ్బంది త్వరగా గుర్తించి డిఇఐసి కేంద్రానికి చేర్చాలని ఇందుకు ఆర్.బిఎస్.కె ఉచిత వాహనాన్ని సద్వినియోగం చేయాలన్నారు.ఇక్కడ చికిత్స,థెరపీల ద్వారా చాలా వరకు సమస్య నుండి మెరుగుపడేందుకు వైద్యులు,సిబ్బంది కృషి చేయాలని తద్వారా బాలల భవిష్యత్ జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో డిఈఐసి పిల్లల వైద్య నిపుణులు డా ఎల్. భరత్ చంద్ర, డెంటల్ వైద్యులు కె. సౌజన్య, థెరపిస్ట్ లు వై.లక్ష్మీనారాయణ, కృష్ణవేణి,స్వాతి సిబ్బంది ఉన్నారు.

# స్విమ్స్ కార్మికులకు అధికారులు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

## స్విమ్స్ డైరెక్టర్‌కు కార్మికులు సామూహిక వినతి

తిరుపతి (ఎల్లో సింగం)

స్విమ్స్ కార్మికుల సమస్యలు గత మూడు సంవత్సరాలుగా కొనసాగుతూనే ఉన్నది. ఈ సమస్యలు పరిష్కారం చేయాలని పలుదపాలు అధికారుల చుట్టూ తిరిగినా పరిష్కారం కాలేదు. నేడు స్విమ్స్ డైరెక్టర్ కార్యాలయం వద్ద కార్మికులు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించి. స్విమ్స్ డైరెక్టర్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది.
ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి సుబ్రహ్మణ్యం, స్విమ్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె వేణుగోపాల్, నగర సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు పి. బుజ్జి, ఎన్ మాధవ్, ఆనంద్ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్విమ్స్ ఆస్పత్రిలో 800 మంది కార్మికుల సమస్యలు మూడు సంవత్సరాలుగా కొనసాగుతుంటే యాజమాన్యం పరిష్కరించకుండా చోద్యం చూస్తుందని విమర్శించారు.గత జూన్ నెలలో కార్మికులు అధికారులకు  సమస్యలు చెప్పి చెప్పి విసిగిపోయి సమ్మె నోటీసులు ఇచ్చి సమ్మె చేయడం జరిగింది. సమస్యల పరిష్కరించాల్సిన స్విమ్స్ యాజమాన్యం టీటీడీ యాజమాన్యం సమస్యను పరిష్కరించకుండా మరింత జఠిలం  చేశారన్నారు.
ఎస్మా ప్రయోగిస్తాం సమ్మెలో ఉన్న కార్మికులు విధుల్లోకి చేరకుంటే విధుల నుంచి బహిష్కరిస్తామని బెదిరింపులకు పూనుకున్నారు. అయితే బెదిరింపులు లెక్కచేయని కార్మికులు ఎమర్జెన్సీ మినహా మిగిలిన వార్డులన్నీ విధులు బహిష్కరించి బైఠాయించడం జరిగిందని అన్నారు.ఈ పోరాటం నగరం అంతా చర్చినియంసమైంది, ఏమైపోతుందో అన్న ఆందోళనలో ప్రభుత్వ అధికారులు ఆర్డీవో, ఏ ఎస్ పి జోక్యం చేసుకొని టీటీడీ స్విమ్స్ యాజమాన్యాలతో చర్చలు జరిపి మూడు మాసాల గడువు కావాలని ఈ మూడు మాసాలలో శానిటేషన్ పేరు తొలగించి కార్మికులకు జీతాలు పెంచుతామని సమ్మె కాలంలో కార్మికులు పెట్టిన అన్ని డిమాండ్లను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.అధికారులు ఇచ్చిన గడువు మూడు మాసాలు దాటిపోయి మూడు వారాలు పూర్తయింది. అయినా అధికారులు ఎంతవరకు సమస్యను ముందుకు తీసుకుపోయి పరిష్కరించకుండా ఆలస్యం చేస్తున్నారని ఇప్పటికైనా సమస్య పరిష్కారం కావాలని కార్మికులందరూ పెద్ద ఎత్తున సామూహిక వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అధికారులు ఇచ్చిన హామీలు నిద్రమత్తులో మరిచిపోయారేమో లేక పరిష్కారం చేయకూడదని ఉద్దేశంతో ఉన్నారో ఏమో తెలియడం లేదు కానీ మీరు ఇచ్చిన గడువు



పూర్తయింది మా సమస్యలు పరిష్కారం చేయాలని అధికారులకు గుర్తు చేయడం జరిగిందని అన్నారు.ధర్నా అనంతరం స్విమ్స్ డైరెక్టర్, మెడికల్ సూపరింటెండెంట్, టీటీడీ అకౌంటెంట్, కార్మికులు చేస్తున్న ధర్నా వద్దకు వచ్చి ఈ సమస్యపై యస్కీ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని వాళ్లు రిపోర్టు టిటిడి కి ఇచ్చారని ఈ సమస్య చివరి దశలో ఉంది అతి తొందరలో ఈ సమస్యలన్నీ పరిష్కరిస్తామని శానిటేషన్ పదాన్ని తొలగించి కార్మికులకు న్యాయం చేస్తామని సమ్మె కాలం డిమాండ్లన్నీ పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.వారిచ్చిన హామీతో  ధర్నా కార్యక్రమం విరమించడం జరిగింది. ఈ సమస్య త్వరగా పరిష్కరించకపోతే మరల మరో పోరాటానికి శ్రీకారం చుట్టాల్సి వస్తుందని సిఐటియు నేతలు హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో స్విమ్స్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి జి రవి, అధ్యక్షులు వి సూరి, కోశాధికారి మారి ముత్తు, నాయకులు గోపి, రత్న వేలు, జనార్ధన్, కోటయ్య, జయమ్మ, కుమారి, ఎం సుబ్బు యాదవ్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు కే వేణుగోపాల్స్విమ్స్ కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్.

# అసత్య ప్రచారాల ముఠాపై కఠిన చర్యలు తీసుకోండి

## ఎస్పీకి జనసేన విజ్ఞప్తి

**-తాతంశెట్టి నాగేంద్ర ఆధ్వర్యంలో ఎస్పీ ధీరజ్ కునుబిల్లిని కలిసిన జనసేన బృందం**

**-'ఫేక్ ఐడీలతో వ్యక్తిత్వ హననం చేస్తున్నవారిపై చర్యలు తప్పవు': ఎస్పీ హామీ**



చిట్వేల్ అక్టోబర్ 23(ఎల్లో సింగం ప్రతినిధి)

పార్టీకి నష్టం కలిగించేలా, నాయకులపై అసత్య ఆరోపణలతో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్న ముఠాపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జనసేన రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన జనసేన సీనియర్ నాయకులతో కలిసి గురువారం ఉదయం 12 గంటలకు జిల్లా ఎస్పీ కునుగులి ధీరజ్ ఐపీఎస్ మర్యాద పూర్వకంగా కలిశారు.

**-ఎస్పీకి ఫిర్యాదు:**

పార్టీకి సంబంధం లేని వ్యక్తులు పార్టీ పేరు చెప్పి నష్టం కలిగిస్తున్నారని, ముఖ్యంగా ప్రత్యక్షంగా ఫేస్‌బుక్ ఐడీలతో మరియు ఫేక్ ఖాతాలతో పార్టీకి నష్టం కలిగేలా, నాయకులపై అసత్య ఆరోపణలతో వ్యక్తిత్వ హననం చేస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శ్రీ నాగేంద్ర ఎస్పీకి విజ్ఞప్తి చేశారు. దీనికి సంబంధించిన అన్ని రకాల ఆధారాలను కూడా ఎస్పీకి సమర్పించారు.గతంలో రైల్వే కోడూరు పోలీస్ స్టేషన్‌లో ఇదే విషయంపై ఇచ్చిన ఫిర్యాదులను కూడా ఎస్పీ  దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

**-ఎస్పీ హామీ**

ఫిర్యాదుపై ఎస్పీ శ్రీ ధీరజ్ కునుగులి వెంటనే స్పందించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి, నివేదిక తెప్పించుకుంటానని, ఆ తర్వాత చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జనసేన నాయకులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీ తాతంశెట్టి నాగేంద్రతో పాటు జోగినేని మణి, పగడాల చంద్రశేఖర్, ఆలం రమేష్, పగడాల వెంకటేష్, ఆనాల సునీల్ తదితర జనసేన నాయకులు పాల్గొన్నారు.

# గిరిజనులకు మినీ ట్రాక్టర్లు పంపిణీ



సీతంపేట అక్టోబర్ 23(ఎల్లోసింగం)

సీతంపేటఐటిడిఏ పరిధిలో ఉన్నగిరిజనులకు హార్టికల్చర్2019-20పథకం ద్వారా 50శాతంసబ్సిడీపై గురువారంఐటి డిఏ ఆవరణంలో 5గురు గిరిజన రైతులకుమినీ ట్రాక్టర్స్ పంపిణీ చేశారు.సీతంపేట, భామిని,బూర్జ, సారవకోట రైతులకు ప్రాజెక్ట్ అధికారి పవార్ స్వప్నిల్ జగన్నాథ్ చేతులుమీదుగా అందించారు. ఈ సందర్భంగా పిఒ మాట్లాడుతూ మినీ ట్రాక్టర్ ఇవ్వడంవల్ల రైతులకు ఎంతగానోఉపయోగపడతాయన్నారు.ఈకార్యక్రమంలోపిహెచ్ వెంకట గణేష్, డిడి అన్నదొర, డిప్యూటీ ఇఒ రామ్మోహన్ రావుతదితరులు పాల్గొన్నారు.

# 40 మందికి కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు




సీతంపేట అక్టోబర్ 23(ఎల్లోసింగం)

స్థానిక ఏరియా ఆసుపత్రిలో జెమ్స్ వైద్యులతో నిర్వహించిన కాన్సర్ స్క్రీనింగ్ ఉచిత పరీక్షలకు 40 మంది రోగులు హాజరయ్యారు. వీరికి ఉచితంగాకేన్సర్ పరీక్షలను నిర్వహించారు. వీరిలో నలుగురిని జెమ్స్ ఆసుపత్రికి రిఫర్ చేశారు. కార్యక్రమంలో ఐటిడిఏ డిప్యూటీ డిఎంహెచ్ఐవిజయపార్వతి,ఏరియాఆసుపత్రి సూపరింటెండెంట్ బి. శ్రీనివాసరావు, జెమ్స్ వైద్యులు డాక్టర్ మానస,డాక్టర్ తమయ, డాక్టర్ కీర్తన, డాక్టర్ జాన్వి, డాక్టర్ రేష్మ, డాక్టర్ ప్రశాంతితదితరులు పాల్గొన్నారు.

# చిట్వేల్ మండలంలో 13 గ్రామాల్లో విజయవంతంగా వైద్య శిబిరాలు

## -ప్రజలకు రోగ నిర్ధారణ, మందుల పంపిణీబీ ఆరోగ్య చైతన్యంపై వైద్య సిబ్బంది సంతోషం

చిట్వేల్, అక్టోబరు 23 (ఎల్లో సింగం ప్రతినిధి)



అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు నియోజకవర్గం, చిట్వేల్ మండల పరిధిలోని మొత్తం పదమూడు గ్రామాల్లో శుక్రవారం  వైద్య శిబిరాలు ఘనంగా నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యాధికారి ఆదేశాల మేరకు చిట్వేల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) సిబ్బంది ఆధ్వర్యంలో ఈ శిబిరాలను నిర్వహించి, ప్రజలకు వైద్య సేవలు అందించారు.

**-అందించిన సేవలు:**

ఈ శిబిరాలలో ప్రజలకు రోగ నిర్ధారణ మందుల పంపిణీ, ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అంతేకాక, వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన సూచనలు, ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాల్సిన విధానంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు.మొత్తం ఇరవైమూడు మంది వైద్య సిబ్బంది ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు. తమ గ్రామాల్లో ఉచితంగా వైద్య సేవలు అందడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. శిబిరాల నిర్వహణ అనంతరం, అధికారులు ప్రజల ఆరోగ్య పరిస్థితులను సమీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు.చిట్వేల్ పీహెచ్‌సీ సిబ్బంది అందించిన ఈ ఆరోగ్య విద్యా కార్యక్రమాల వలన ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెరిగిందని వైద్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకుడు ఇస్మాయిల్ బాషా, వైద్య ప్రచార అధికారి కల్పన, సహాయక నర్సు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in